# ప్రజాక్షేత్రం

PRAJA KSHETRAM

prajakshetram.in



అతి కొద్ది కాలంలోనే ఆదరణ పొందిన 'ప్రజాక్షేత్రం'
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని మండలాల వారిగా
నియోజకవర్గాల వారిగా, జిల్లాల వారిగా

రిపోర్టర్లు కావలెను

అనుభవం గలవారికి ప్రాధాన్యం ఇవ్వబడును

ప్రజాక్షేత్రం PRAJA KSHETRAM


కాల్ : 9177920459



సంపుటి - 01 | సంచిక - 212 | హైదరాబాద్ | శుక్రవారం | 12- 11 -2024 | పేజీలు - 6 | వెల.4/-


# ప్రధాని మోదీకి మరో అరుదైన గౌరవం..

## - అత్యున్నత జాతీయ పురస్కారం ప్రకటించిన డొమినికా



హైదరాబాద్, ప్రజాక్షేత్రం:

భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి అరుదైన గౌరవందక్కింది. ఉత్తర అమెరికా ఖండంలోని కరేబియన్ ప్రాంతంలోని డొమినికా, భారత ప్రధాని నరేంద్ర మోదీకి అత్యున్నత జాతీయ గౌరవాన్ని ప్రదానం చేస్తున్నట్లు ప్రకటించింది. జూఎ×ణ-19 మహమ్మారి సమయంలో డొమినికాకు చేసిన కృషికి, భారత్ డొమినికా మధ్య భాగస్వామ్యాన్ని బలోపేతం చేయడంలో ఆయన చేసిన అంకితభావానికి గుర్తింపుగా ప్రధాని మోదీకి డొమినికా తన అత్యున్నత జాతీయ అవార్డు డొమినికా అవార్డ్ ఆఫ్ హానర్‌ను ప్రదానం చేస్తున్నట్లు ప్రకటించింది. చిన్న కరేబియన్ ద్వీప దేశమైన డొమినికా, భారత ప్రధాని నరేంద్ర మోదీని తమ దేశ అత్యున్నత జాతీయ గౌరవంతో సత్కరించనున్నట్లు ప్రకటించింది. ఈ ప్రకటన రాబోయే ఇండియా-కారికోమ్ సమ్మిట్ సమయంలో చేయనున్నట్లు తెలిపింది. కోవిడ్ -19 మహమ్మారి సమయంలో ప్రపంచవ్యాప్త సహకారం, కరేబియన్ దేశాలతో భారతదేశ సంబంధాలను బలోపేతం చేయడానికి ఆయన చేసిన కృషికి ప్రధాని మోదీకి ఈ గౌరవం ఇవ్వనున్నట్లు ప్రకటించింది.డొమినికా ఈ అత్యున్నత గౌరవం ప్రపంచ స్థాయిలో విశేష కృషి చేసిన వ్యక్తులకు మాత్రమే ఇస్తారు. ప్రధాని మోదీకి, ఈ గౌరవం భారతదేశం ఇకపై కేవలం ఆసియా లేదా దాని పొరుగు దేశాలకు మాత్రమే పరిమితం కాదని, ప్రపంచంలోని ఇతర చిన్న దేశాలతో తన సంబంధాలను బలోపేతం చేస్తోందని సూచిస్తుంది. కోవిడ్ -19 మహమ్మారి సమయంలో, ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ "వ్యాక్సిన్ మైత్రి" ప్రచారం క్రింద డొమినికా, ఇతర కరేబియన్ దేశాలకు భారతదేశంలో తయారు చేసిన వ్యాక్సిన్‌ల సరుకును పంపారు. భారతదేశం ఈ దాతృత్వాన్ని ప్రపంచం మొత్తం మెచ్చుకుంది. దీని కారణంగా, భారతదేశం గ్లోబల్ ఇమేజ్ బాధ్యతాయుతమైన, విశ్వసనీయ భాగస్వామిగా ఉద్భవించింది. ఇది అనేక దేశాలకు అవసరమైన సమయాల్లో సహాయం చేసింది.భారతదేశం, కరేబియన్ కమ్యూనిటీ దేశాల మధ్య దౌత్య, ఆర్థిక సంబంధాలు ఇటీవలి సంవత్సరాలలో గణనీయంగా పెరిగాయి. వాతావరణ మార్పు, సాంకేతిక సహకారం, ఇంధన రంగాలలో భారతదేశం కరేబియన్ దేశాలకు మద్దతు ఇచ్చింది. ఇది కాకుండా, ఈ దేశాల నుండి విద్యార్థులు కూడా భారతదేశంలో చదువుకోవడానికి వస్తున్నారు. ఇది రెండు దేశాల మధ్య సాంస్కృతిక అవగాహనను మిగతా 2లో..

### మిడి మిడి జ్ఞానంతో సీఎం రేవంత్ రెడ్డి

# వ్యాఖ్యలు కిషన్ రెడ్డి



హైదరాబాద్: ప్రజాక్షేత్రం:

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మిడి మిడి జ్ఞానంతో మాట్లాడుతున్నారని... గవర్నర్ ఏ నిర్ణయం తీసుకోవాలన్నా లీగల్ ఒపీనియన్ తీసుకోవాల్సి ఉంటుందని ఈ క్రమంలో కొంత జాప్యం జరిగితే తొందరపాటుగా వ్యాఖ్యలు చేయడం సరికాదని, అంతమాత్రాన బీజేపీ, బీఆర్ఎస్ ఒకటే చెప్పడం అవివేకమని కేంద్ర గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా గురువారం ఆయన హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడుతూ.. అవినీతి ఎక్కడ జరిగినా విచారణ జరపాలన్నది తమ డిమాండ్ అని అన్నారు. కాళేశ్వరం మీద సీబీఐ విచారణకు డిమాండ్ చేశామని, సీఎం రేవంత్ రెడ్డి విచారణ కోరారా.. అని ప్రశ్నించారు. తెలంగాణ అభివృద్ధికి వ్యతిరేకంగా కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు వ్యవహరిస్తున్నాయని ఆయన విమర్శించారు.వైఫల్యాలను, అసమర్థత నుంచి దృష్టి మళ్లించేందుకు రెండు పార్టీలు పోటీ పడుతున్నాయని, కేటీఆర్, కేసీఆర్ ఇచ్చే సర్టిఫికెట్లు తమకు అవసరం లేదని కిషన్ రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ హయాంలో ప్రధాని మోదీ తెలంగాణకు వచ్చి ప్రాజెక్టులు ప్రారంభించడానికి వస్తే బయటకు రాని కేసీఆర్, కేటీఆర్‌కు మాట్లాడే అర్హత లేదన్నారు. కలెక్టర్ మీద దాడి తప్పు అని.. కానీ గ్రామస్తులపై అక్రమ కేసులు పెట్టడం కూడా సరికాదని అభిప్రాయం వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి సొంత నియోజకవర్గంలో మిగతా 2లో..

### బీఆర్ఎస్ నేతలు అలా చేస్తే

# తీవ్ర పరిణామాలు..

## - మంత్రి పొంగులేటి మాస్ వార్నింగ్

హైదరాబాద్:ప్రజాక్షేత్రం:

రైతులను నష్టపెట్టాలన్నది తమ ప్రభుత్వ ఉద్దేశం కాదని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. వారి సమస్యలను వినడానికి, పరిష్కరించడానికి ప్రభుత్వం ఎప్పుడూ సిద్ధంగానే ఉంటుందని తెలిపారు. రైతుల ముసుగులో అధికారులను చంపే ప్రయత్నం చేయడం మంచి పద్ధతి కాదని అన్నారు. లగచర్ల సంఘటను ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుంటుందని అన్నారు. ఈ రోజు అధికారులపై దాడి జరిగినట్లుగానే ..రేపు రాజకీయ నాయకులు, ప్రజలపై దాడి జరిగితే ప్రభుత్వం ఉపేక్షించదని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హెచ్చరించారు. ఇవాళ (గురువారం) గాంధీభవన్‌లో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.



వికారాబాద్ జిల్లాకు ఫస్ట్ మేజిస్ట్రేట్‌గా ఉన్న కలెక్టర్‌పైనే హత్యాయత్నం చేయడానికి కుట్ర పన్నారని ఆరోపించారు. అధికారుల మీద దాడి జరగడం మనమీద మనం దాడి చేసుకునట్లేనని మిగతా 2లో..

# మేనిఫెస్టో ఘనం.. అమలు శూన్యం..

- ఎన్నికల సందర్భంగా భారీ మేనిఫెస్టో ప్రకటించిన ఎమ్మెల్యే వివేక్
- తమ సమస్యలు పరిష్కారం అవుతాయని నమ్మిన జనం
- ఏడాది కాలంగా ఒక్క ప్రధాన సమస్య పట్టించుకోని వైనం
- కేవలం మంత్రి పదవి కోసమే తిరుగుతున్నారన్న అపవాదు.
- త్వరగా ఇచ్చిన హామీల పరిష్కారం వైపు అడుగులు వేయాలని కోరుతున్న ప్రజలు
- ఏడాది పాలనలో ఎమ్మెల్యేల పనితీరుపై నాంది ప్రోగ్రెస్ రిపోర్ట్



చెన్నూర్ నవంబర్ 14(ప్రజాక్షేత్రం):

ఎన్నికల్లో గెలిచేందుకు నేతలు హామీలు ఇవ్వడం సాధారణమే.. తాము ఏం చేస్తామో.. చేయాలనుకుంటున్నామో.. అని ప్రజలకు వివరించి, ప్రచారంలో వాటినే ప్రస్తావిస్తారు. గెలవగానే వాటి అమలు కోసం ప్రయత్నిస్తారు. అయితే, నేతలు భారీగా హామీలు ఇచ్చి వాటిని అమలు చేయకుండా నిర్లక్ష్యం వహిస్తే ఎలా అనేది ప్రశ్నార్థకంగా మారింది. ఇచ్చిన హామీల్లో మొదటి ఏడాదిలో అన్నింటిని నెరవేర్చకపోయినా, కనీసం అందులో కొంత వరకైనా పూర్తి చేయాలి కదా.. కనీసం అటు వైపుగా అడుగులు పడాలి కదా అన్నది. ప్రజాభిప్రాయం. కానీ, ఇవేమీ పట్టించుకోకుండా నేతలు తమ పనుల్లో తాము బిజీ అయ్యారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి దాదాపు మిగతా 2లో..

### లగచర్ల దాడి కేసులో షాకింగ్ విషయాలు బయటపెట్టిన

# పట్నం నరేందర్‌రెడ్డి



వికారాబాద్ నవంబర్ 14 (ప్రజాక్షేత్రం):

తెలంగాణలో సంచలనం సృష్టించిన లగచర్లలో ప్రభుత్వాధికారులపై దాడి కేసు కీలక మలుపు చోటు చేసుకుంది. లగచర్లలో ప్రభుత్వాధికారులపై దాడి కేసులో అరెస్టైన మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి తెలంగాణ హైకోర్టులో గురువారం బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు. బొమరాస్‌పేట్ స్టేషన్‌లో నమోదైన కేసుతో తనకు ఎలాంటి సంబంధం లేదని రిమాండ్ రిపోర్టులో పట్నం నరేందర్‌రెడ్డి తెలిపారు. టీఐఐసీ కోసం భూమి కోల్పోయే బాధితులే అధికారులపై దాడి చేశారని చెప్పారు. ఈ విషయాన్ని సరిగా పరిశీలించకుండానే కిందికోర్టు తనను పోలీసు కస్టడీకి పంపిందని అన్నారు. ఈ ఘటనతో తనకు సంబంధం ఉన్నట్లు ఎలాంటి ఆధారాలు పోలీసులు సమర్పించలేదని పట్నం నరేందర్‌రెడ్డి స్పష్టం చేశారు.రిమాండ్ డైరీలో పేర్కొన్నట్లు అరెస్టును సమర్థించే కారణాలు తెలపలేదని మిగతా 2లో..

### కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన

# మంత్రి జూపల్లి కృష్ణారావు




నిజామాబాద్ నవంబర్:14(ప్రజాక్షేత్రం):

నిజామాబాద్ జిల్లా ఆర్మూర్‌లో వరి కొనుగోలు కేంద్రాన్ని మంత్రి జూపల్లి కృష్ణరావు పరిశీలించారు.ఆర్మూర్ చేరుకున్న మంత్రికి కాంగ్రెస్ నాయకులు ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా మంత్రి అధికారులు,రైతులతో మాట్లాడారు. ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేశ్ రెడ్డి మంత్రిని వివిద సమస్యలపై మాట్లాడారు.మంత్రి మాట్లాడుతూకాంగ్రెస్ పార్టీ 70 ఏళ్లలో చేయని అప్పులు బిఆర్ఎస్ ప్రభుత్వం 10 ఏళ్ళలో చేసిందని మంత్రి జూపల్లి కృష్ణ రావు ఆరోపించారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం లో దళారులు రైస్ మిల్లర్లు కుమ్మక్కై రైతులను మోసగించారని తెలిపారు. రాజకీయ చరిత్రలో ఏ ప్రభుత్వం కొనుగోలు చేయని విధంగా రేవంత్ రెడ్డి సర్కార్ సన్నవడ్లను కొనుగోలు చేస్తుందని తెలిపారు.కొనుగోలు కేంద్రం వద్ద మెప్మా మహిళా సంఘాల ఆధ్వర్యంలో కొలుగోలు చేసిన తర్వాత రైతులకు మిగతా 2లో..

# నన్ను ఏదో కేసులో ఇరికించి అరెస్ట్ చేస్తావని ఎప్పుడో తెలుసు

- ఓటేసిన పాపానికి రైతుల భూములు కాజేయాలనుకోవడం కుట్ర అన్న కేటీఆర్
- ఎదురు తిరిగిన పాపానికి రైతులను నడవలేకుండా చిత్రహింసలు ఎవరు పెట్టారని నిలదీత
- రైతుల గొంతుక అయి అరెస్టైతే గర్వపడతానన్న కేటీఆర్
- అరెస్ట్ చేసుకో రేవంత్ రెడ్డి...
- నిజం దమ్ము చూద్దువంటూ సవాల్

2 లో



ప్రజాక్షేత్రం
PRAJA KSHETRAM
శుక్రవారం 15 నవంబర్ 2024

# లగచర్ల దాడి కేసులో షాకింగ్ విషయాలు బయటపెట్టిన పట్నం నరేందర్‌రెడ్డి

మెదటిపేజీ తరువాయి

అన్నారు. అరెస్టు అక్రమం, రాజకీయ ప్రేరేపితమన్న విషయాన్ని కిందికోర్టు గ్రహించ లేదన్నారు. వీటిని పరిగణనలోకి తీసుకుని రిమాండ్ ఉత్తర్వులను కొట్టి వేయాలని పట్నం నరేందర్‌రెడ్డి హైకోర్టుకు విన్నవించారు. కాగా సోమ వారం ఈ పిటిషన్ విచారణకు వచ్చే అవకాశం ఉంది. అలాగే లగచర్ల దాడి కేసు ఎఫ్ఐఆర్‌ను క్వాష్ చేయాలని హైకోర్టులో లగచర్ల ప్రజలు పిటిషన్ దాఖలు చేశారు. తమ కుటుంబ సభ్యులపై అక్రమ కేసు పెట్టారని ఈ కేసులను కొట్టి వేయాలని హైకోర్టులో గ్రామస్తులు పిటిషన్ వేశారు.

**పథకం ప్రకారమే లగచర్ల దాడి...**

కాగా.. వికారాబాద్ జిల్లా, కొడంగల్ లగచర్ల దాడి పథకం ప్రకారమే జరిగిందని.. ఒక్కటొక్కటిగా సాక్ష్యాలు వెలుగులోకి వస్తున్నాయని పోలీసులు తెలిపారు. సర్కార్ ఇచ్చిన జాబితాలో.. బీఆర్ఎస్ నేత సురేష్‌కు సంబంధించిన భూమి లేదని ప్రభుత్వం తేల్చింది. సురేష్, సోదరుడు మహేష్‌కు ఎలాంటి భూమి లేదని నివేదిక ఇచ్చింది. 42 మంది నిందితుల్లో 17 మందికి ల్యాండ్ లేదని జిల్లా కలెక్టర్ తేల్చారు. బయట గ్రామం నుంచి వచ్చి దాడులకు పాల్పడినట్టు ఐజీ సత్యనారాయణ వెల్లడించారు. పట్నం నరేందర్‌రెడ్డి సెల్‌ఫోన్‌ను పోలీసులు సీజ్ చేశారు. ఫోన్ ఓపెన్ చేసేందుకు మేజిస్ట్రేట్ అనుమతి కోరారు. సురేష్, నరేందర్‌రెడ్డి నుంచి ఎవరి నుంచి ఆదేశాలు వచ్చాయో తేల్చే పనిలో పోలీసులు ఉన్నారు. పట్నం నరేందర్ రెడ్డిను కస్టడీకి పోలీసులు కోరారు.

**దర్యాప్తు ముమ్మరం..**

లగచర్ల ఘటనపై పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. మొత్తం ఈ కేసులో 20 మందిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఇప్పటికే బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించిన విషయం తెలిసిందే. ఆయనకు కొండంగల్ కోర్టు ఈ నెల 27 వరకు రిమాండ్ విధించింది. పట్నం నరేందర్ రెడ్డి రిమాండ్ రిపోర్ట్‌లో కేటీఆర్ పేరు చేర్చారు. కేటీఆర్‌తో నరేందర్ రెడ్డి పలుమార్లు ఫోన్ చేసి మాట్లాడినట్లు పోలీసులు గుర్తించారు. కాల్ డేటాతో పాటు.. ఇద్దరి మధ్య సంభాషణలకు సంబంధించి కాల్ రికార్డులు స్వాధీనం చేసుకున్నారు. రైతులను రెచ్చగొట్టి అధికారులపై దాడులతో పాటు.. ఎంత వరకైనా వెళ్లాలంటూ నరేందర్ రెడ్డిని కేటీఆర్ పురమాయించినట్లుగా ప్రాథమిక దర్యాప్తులో వెల్లడైంది.

**కేటీఆర్లో పార్క్‌లో నరేందర్‌రెడ్డి అరెస్ట్..**

నరేందర్‌రెడ్డి బుధవారం ఉదయం 6 గంటల సమయంలో జూబ్లీహిల్స్‌లోని కేబీఆర్ పార్క్‌లో ఉండగా.. వికారాబాద్ టాస్క్‌ఫోర్స్, ప్రత్యేక పోలీసు బృందాలు అరెస్టు చేశాయి. అక్కడి నుంచి నేరుగా వికారాబాద్‌లోని పోలీసు శిక్షణ కేంద్రానికి తరలించాయి. ఉదయం 8.30 నుంచి 1.30 వరకు.. ఐదుగంటల పాటు నరేందర్‌రెడ్డిని డీఎస్పీ స్థాయి అధికారి నేతృత్వంలోని దర్యాప్తు బృందం విచారించింది. ఆ తర్వాత తమ వద్ద ఉన్న సాంకేతిక ఆధారాలను ఆయన ముందు పెట్టి.. పలు ప్రశ్నలు సంధించింది. అదే సమయంలో.. జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి, ఆ తర్వాత మల్టీజోన్-2 ఐజీ సత్యనారాయణ కూడా నరేందర్‌రెడ్డిని విడివిడిగా విచారించారు. "అధికారులపై దాడికి ముందు బోనగాని సురేశ్‌రాజ్‌తో ఏం మాట్లాడారు? కర్రలు, కారంపొడిని సిద్ధం చేసుకోవాలని గ్రామస్థులను ప్రోత్సహించారా? దాడి జరిగిన తర్వాత సురేశ్ కాల్ చేశాడా? ఇప్పుడు అతను ఎక్కడ ఉన్నాడు?" అని పోలీసులు ప్రశ్నించినట్లు తెలిసింది.

**ముక్తసరి సమాధానాలు..**

అయితే.. నరేందర్‌రెడ్డి విచారణకు సహకరించలేదని తెలిసింది. పలు ప్రశ్నలకు "తెలియదు".. "నాకు సంబంధం లేదు".. "కాదు".. అని ముక్తసరి సమాధానాలు చెప్పినట్లు సమాచారం. "ఎమ్మెల్యేగా పనిచేశాను. కార్యకర్తలు ఫోన్ చేస్తుంటారు. ప్రతి ఒక్కరి ఫోన్‌ను ఆన్సర్ చేస్తాను" అని పేర్కొన్నట్లు విశ్వసనీయవర్గాలు తెలిపాయి. దర్యాప్తునకు నరేందర్‌రెడ్డి సహకరించకపోవడంతో.. తమ వద్ద ఉన్న సాంకేతిక ఆధారాలను ముందు పెట్టిన పోలీసులు.. నరేందర్‌రెడ్డిని అరెస్టు చేస్తున్నట్లు ప్రకటించారు. అనంతరం నరేందర్‌రెడ్డిని పరిగి మీదుగా కొడంగల్ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అక్కడ వైద్య పరీక్షలు నిర్వహించాక.. కొడంగల్ కోర్టులో హాజరుపరిచారు. అప్పటికే పోలీసులు అక్కడ రిజర్వ్ బలగాలతో భారీ భద్రతను ఏర్పాటు చేశారు. నరేందర్‌రెడ్డి తరపున బీఆర్ఎస్ లీగల్‌సెల్ న్యాయవాదులు వాదనలను వినిపించారు. వాదోపవాదాలను నమోదు చేసుకున్న జడ్జి.. నరేందర్‌రెడ్డికి 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ విధించారు. భారీ పోలీసు బందోబస్తు మధ్య నరేందర్‌రెడ్డిని చర్లపల్లి జైలుకు తరలించారు. ఈ కేసులో మంగళవారం 16 మంది రిమాండ్‌కు వెళ్లగా.. బుధవారం నరేందర్‌రెడ్డితోపాటు శివ(ఏ-3), బోగమోని మహేశ్(ఏ-21), బేగరి విశాల్(ఏ-22), నీరటి సాయిలు(ఏ-24), నీరటి రమేశ్(ఏ-27)లను పోలీసులు అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించారు. కాగా.. కొడంగల్ కోర్టు వద్ద పలువురు బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు ఆందోళన చేపట్టారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలిచ్చారు. కుట్రపూరితంగా నరేందర్‌రెడ్డిని అరెస్టు చేశారని ఆరోపించారు. అటు కొడంగల్ నియోజకవర్గంలో ఇంటర్నెట్ సేవల బంద్ కొనసాగుతోంది. దీంతో.. మంగళవారం కూడా మీసేవా కేంద్రాలు, బ్యాంకులు పనిచేయలేదు.

## నన్ను ఏదో కేసులో ఇరికించి అరెస్ట్ చేస్తావని ఎప్పుడో తెలుసు

**హైదరాబాద్, ప్రజాక్షేత్రం:**

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరోసారి రేవంత్ రెడ్డిపైనా, కాంగ్రెస్ ప్రభుత్వంపైనా నిప్పులు చెరిగారు. లగచర్ల ఘటనలో కుట్ర జరిగిందని చెబుతుండటంపై ఆయన ఎక్స్ వేదికగా తీవ్రంగా స్పందించారు. 'ఎవనిదిరా కుట్ర ఏంది ఆ కుట్ర' అంటూ ప్రశ్నల వర్షం కురిపించారు.'నీకు ఓటేసిన పాపానికి వారి భూములను కాజేయాలనుకోవడం కుట్ర కాదా నీ అల్లుని కోసమో, అన్న కోసమో... రైతన్న నోట్లో మట్టి కొట్టడం కుట్ర కాదా గత తొమ్మిది నెలలుగా రైతుల జీవితాలను రోడ్డుకు ఈడ్వడం కుట్ర కాదా నీ ప్రైవేట్ సైన్యంతో తండ్రిని కొడుక్కి, బిడ్డను తల్లికి, భార్యను భర్తకి దూరం చెయ్యడం ఎవరి కుట్ర? పేద లంబాడా రైతులను బూతులు తిట్టి, బెదిరించింది ఎవరి కుట్ర ఎవని కోసం కుట్ర మర్లపడ (తిరగబడ్డ) రైతులు... ఎదురు తిరిగిన పాపానికి నడవలేకుండా చిత్రహింసలు పెట్టింది ఎవరి కుట్ర 50 లక్షల బ్యాగులతో దొరికిన దొంగలకు, రైతు కష్టం కుట్రగా కాక ఎలా కనిపిస్తుంది' అని ఎక్స్ వేదికగా మండిపడ్డారు.నన్ను ఏదో కేసులో ఇరికించి అరెస్ట్ చేస్తావని ఎప్పుడో తెలుసునని రేవంత్ రెడ్డిని ఉద్దేశించి పేర్కొన్నారు. రైతుల గొంతు అయినందుకే తనను అరెస్ట్ చేస్తే అందుకు గర్వపడతానన్నారు. నీ కుట్రలకు భయపడేవాళ్లు ఇక్కడ ఎవరూ లేరని హెచ్చరించారు. 'అరెస్ట్ చేసుకో రేవంత్ రెడ్డి... చూద్దువుగానీ నిజానికి ఉన్న దమ్మేంటో' అని రాసుకొచ్చారు.

## కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన మంత్రి జూపల్లి కృష్ణారావు




మెదటిపేజీ తరువాయి

17 తేమను పరిశీలించి తూకం చేసిన రసీదులను ఇచ్చిన తర్వాతనే మిల్లలకు పంపించాలని సూచించారు.రైతు భరోసా రుణమాఫీ విషయంలో ఆలస్యమవుతున్న వాస్తవమేనని తెలిపారు.నేను రాజినామ చేయ డానికైనా సిద్దమీ మీ ప్రభుత్వం అత్త సొమ్మును అల్లుడు దానం చేసినట్లు ఓట్ల కోసమే 7000 కోట్లకు రింగు రోడ్డును అమ్ముకున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏ ఆస్తి అమ్మకుండానే 18 వేళ కోట్ల రుణమాఫీ చేసిందన్నారు.70 ఏళ్ల పాలనలో చేసిన అప్పులను పదేళ్లలో టిఆర్ఎస్ ప్రభుత్వం చేసిందని 70 ఏళ్ల పరిపాలనలో 60 వేల కోట్ల అప్పు ఉంటే పదేండ్ల కేసీఆర్ పాలనలో 8 లక్షల కోట్ల అప్పు చేశారని ఆరోపించారు.


## ఐదుసార్లు ఎమ్మెల్యే...కంటి పరీక్షకు క్యూలైన్‌లో..!



**హైదరాబాద్ నవంబర్ 14 (ప్రజాక్షేత్రం):**

ఒక్కసారి ఎమ్మెల్యేగా గెలిస్తేనే పెద్ద కారు...గన్ మెన్లు..వెంట అనుచర గణం, నలగని ఖద్దరు చొక్కా, స్టార్ హొటల్స్ భోజనం.. విలాస వంత మైన జీవనం వారి సొంతం. ఈ రోజుల్లో వార్డు మెంబర్, ఎంపీటీసీలే పద వుల దర్పం దర్జాలు ప్రదర్శించుకుంటుంటారు. అలాంటిది ఏకంగా 21 ఏళ్లు ఎమ్మెల్యేగా కొనసాగితే ఎలా ఉండాలి?. కాని సీపీఐ(ఎంఎల్) న్యూడె మోక్రసీ మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య మాత్రం ఐదు సార్లు ఎమ్మెల్యేగా గెలిచినా అధికార దర్పానికి, విలాసాలకు దూరంగా వ్యవహరిస్తు నీతి, నిజాయితీకి, సాదాసీదా జీవితానికి నిలువెత్తు నిదర్శనంగా అందరికి ఆదర్శంగా నిలుస్తున్నారు. నిరాడంబర జీవనం గడిపే ఇల్లెందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య ఇప్పటికీ తన జీవన పంథా మార్చుకోవడం లేదు. పదవిలో ఉన్నంతకాలం బస్సు, ట్రైన్‌లో హైదరాబాద్ వచ్చి విద్యా నగర్‌లోని పార్టీ ఆఫీసులో పడుకుని ఆటోలో అసెంబ్లీకి వచ్చేవాడు. జీహెచ్ఎంసీ రూ.5 భోజనం చేసేవారు. పబ్లిసిటీకి అవినీతికి దూరంగా ఉండే నర్సయ్యకు కొద్దిపాటి పొలం తప్పా ఆస్తులు లేవు. అయిదు సార్లు ఎమ్మెల్యేగా పొందిన జీతం మొత్తం పార్టీకే ఇచ్చే వారు. ఇప్పటికి సైకిల్‌పై వెళ్లడం, ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించడం వంటి వి ఆయన విషయంలో సర్వ సాధారణంగా కనిపిస్తాయి. ఈ క్రమంలోనే తాజాగా భద్రాద్రి కొత్త గూడెం జిల్లా పాల్వంచలోని ఎల్‌వీ ప్రసాద్ ఆస్పత్రిలో కంటి పరీక్షల కోసం వచ్చిన గుమ్మడి నర్సయ్య మాజీ ఎమ్మెల్యే అన్న ప్రోటోకాల్ కు దూరంగా సాధారణ జనం మాదిరిగానే వ్యవహరించి మరోసారి తన నిరాడంబరత చాటుకున్నారు. అక్కడ అందరితో పాటే ఓపీ చీటీ తీసుకుని వైద్యుల గది ముందు క్యూలో వేచి ఉండి తన వంతు వచ్చాక కంటి పరీక్ష చేయించుకున్నారు. గుమ్మడి నర్సయ్య మాత్రం ఔన్నత్యాన్ని చూసి పలువురు అభినందించారు. గుమ్మడి నర్సయ్య ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇల్లందు నియోజకవర్గం నుంచి 1983, 1985, 1989, 1999, 2004లో ఐదు సార్లు ఎమ్మెల్యేగా పనిచేశారు.

## మమ్మల్ని ఆదుకోండి ఎంపీ అరవింద్‌కు వినతిపత్రం



**నిజామాబాద్ నవంబర్:14(ప్రజాక్షేత్రం):**

నిజామాబాద్ జిల్లా మాక్లూర్ మండల ఓడ్యాట్ పల్లి గ్రామంలో పల్లి రైల్వే లైన్ ఎస్సీ కాలనీలో 22 ఇళ్లకు చెందిన రైల్వే జోన్లు వెళ్ళిపోయినాయి కావున వారికి ఎలాంటి సౌకర్యం కల్పించలేరు. కాబట్టి ఎంపీ అరవింద్ వారికి ఇల్లు సాంక్షన్ చేయించాలని ప్లాట్ లకు పట్టాలు ఇప్పించాలని బాధితులు కోరడం జరిగింది. దీనికి ఎంపీ అరవింద్ సానుకూలంగా స్పందించి ఎలాగైనా మీకు ఇండ్లు సాంక్షన్ అయ్యే విధంగా చేస్తానని హామీ ఇచ్చారు.

## మిడి మిడి జ్ఞానంతో సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు కిషన్ రెడ్డి

మెదటిపేజీ తరువాయి

జరిగిన ఘటన అని, ఆయన తన ప్రజలతో మాట్లాడాలని కిషన్ రెడ్డి సూచించారు.మహారాష్ట్ర, ఝూరండ్‌లలో బీజేపీ అధికారంలోకి రాబోతుందని, ఒక్క అవినీతి, కుంభకోణం ఆరోపణ లేకుండా బీజేపీ, శివసేన ప్రభుత్వ పాలన సాగిందని కిషన్ రెడ్డి అన్నారు. ఇండియా ఇంటర్నేషనల్ ట్రేడ్ ఫెయిర్‌లో బొగ్గు శాఖ, గనుల శాఖ విడివిడిగా పెవిలియన్లు ఏర్పాటు చేశామన్నారు. కోల్ ఇండియా ప్రపంచంలోనే 3వ అతిపెద్ద బొగ్గు ఉత్పత్తిదారని, ఇది ఏర్పాటు చేసి 50 ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు చేపడతామన్నారు. బొగ్గు వెలికితీత ముగిసిన తర్వాత ఆ గనులను పర్యావరణానికి, ప్రజలకు ఉపయోగపడేలా ఎలా తీర్చిదిద్దాలి అన్న విషయంపై పనిచేస్తున్నామని చెప్పారు. బొగ్గు పరిశ్రమలో ప్రమాదాలు లేకుండా కార్మికుల క్షేమమే ప్రధాన ఎజెండాగా కార్యక్రమాలు రూపొందించామన్నారు. వచ్చే ఏడాది అక్టోబర్ వరకు కోల్ ఇండియా ఫౌండేషన్ డే ఉత్సవాలు నిర్వహిస్తామని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు.

**గనుల శాఖకు సంబంధించి:**

దేశ అవసరాలకు 95 శాతం రాగి దిగుమతులు చేసుకుంటున్నామని, నిత్యజీవితంలో కాపర్ వినియోగం ఉంటుందని కిషన్ రెడ్డి తెలిపారు. కాపర్ సహా అనేక ఖనిజాలు, ధాతువులు, క్రిటికల్ మినరల్స్ విషయంలో ఆత్మనిర్భర్, స్వయం సమృద్ధి సాధించే ప్రయత్నాలు చేస్తున్నామన్నారు. క్రిటికల్ మినరల్స్‌లో లిథియం ఒకటని.. దాన్ని వెలికితీయడం కష్టతరమైన ప్రక్రియ అని పేర్కొన్నారు. ఈ క్రమంలో కాబిల్ సంస్థను ఏర్పాటు చేశామని, ఇది వివిధ దేశాలు సందర్శించి లిథియం నిక్షేపాల వెలికితీత గురించి తెలుసుకుంటుందన్నారు. సముద్రగర్భంలో ఉన్న ఖనిజాల వెలికితీత గురించి వేలం ప్రక్రియ నిర్వహిస్తామని, లిథియం విషయంలో ఆస్ట్రేలియా, అమెరికా, అరబ్ దేశాలతో ఒప్పందాలు కుదుర్చుకున్నామని కిషన్ రెడ్డి తెలిపారు.

## ప్రధాని మోదీకి మరో అరుదైన గౌరవం..

మెదటిపేజీ తరువాయి

మరింతగా పెంచుతోంది.ప్రధాని మోదీకి డొమినికా ఇచ్చిన ఈ గౌరవం భారతదేశానికి గర్వకారణం మాత్రమే కాదు, భారతదేశ ప్రభావం, సహకారం ఇప్పుడు సరిహద్దులకు అతీతంగా ఉందని ప్రపంచానికి సందేశాన్ని కూడా ఇస్తుంది. కరేబియన్ దేశాలతో భారతదేశం స్నేహం ప్రపంచ స్థాయిలో భారతదేశం సానుకూల ఇమేజ్‌ను మరింత బలోపేతం చేస్తుంది. డొమినికా ప్రధాని మోదీకి ఈ అత్యున్నత గౌరవాన్ని ఇవ్వడం భారతదేశం గ్లోబల్ ఇమేజ్‌ను మరింత బలోపేతం చేసింది. ఈ గౌరవం ప్రధాని మోదీ వ్యక్తిగత విజయం మాత్రమే కాదు, ఇది భారతదేశం మొత్తానికి గర్వించదగిన క్షణం. ఇది ప్రపంచ స్థాయిలో భారతదేశ సహకారం ప్రశంసనీయమని రుజువు చేస్తుంది.

## బీఆర్ఎస్ నేతలు అలా చేస్తే తీవ్ర పరిణామాలు..

మెదటిపేజీ తరువాయి

అన్నారు. రైతుల ముసుగులో కొంతమంది గులాబీ గూండాలు శాంతి భద్రతలకు విఘాతం కలిగించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శలు చేశారు. కుట్రపూరితంగా అధికారులను రైతులకు దూరం చేసే ప్రయత్నం కొంత మంది చేస్తున్నారని మండిపడ్డారు. గులాబీ గూండాల కుట్రలను రైతాం గం అర్థం చేసుకోవాలని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ప్రజ లను కాపాడుకున్నట్లే, అధికారులను కాపాడుకోలేకపోతే పని చేయడానికి ఏ అధికారి ముందుకు వస్తారని ప్రశ్నించారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో కూడా ఇదే పద్ధతి పాటించారా అని నిలదీశారు. ఏం తప్పుచేశారని ఆనా డు ఖమ్మంలో మిర్చి రైతులకు సంకెళ్లు వేసి జైల్లో పెట్టారని ప్రశ్నించారు. మల్లన్నసాగర్‌లో రైతులను దేశద్రోహులుగా చిత్రీకరించారని ఆరో పించా రు. పిల్లా, పాపా, ముసలి అనే తేడా లేకుండా రాత్రికి రాత్రి వారిని అరెస్ట్ చేసి సంకెళ్లు వేసిన సంగతి మరిచారా అని ప్రశ్నించారు. కేటీఆర్ నియోజ కవర్గం సిరిసిల్లలో దళితులకు బేడీలు వేసిన సంగతి మరిచిపోయారా అని నిలదీశారు. లగచర్లలో ఆ పరిస్థితి లేదు కదా అని మంత్ర పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రశ్నించారు.

## మేనిఫెస్టో ఘనం..అమలు శూన్యం..

మెదటిపేజీ తరువాయి

ఏడాది పూర్తవుతున్న సందర్భంగా ఎమ్మెల్యేల పనితీరుపై ప్రజల్లో చర్చ సాగుతోంది. చెన్నూరు.. ఎన్నికల సందర్భంగా పొలిటికల్ హీట్ పుట్టించిన నియోజకవర్గం.. కేసీఆర్ సొంత మనిషిగా, రాజకీయాల్లో తనదైన ముద్ర వేసుకున్న బాల్య సుమన్ కు వేల కోట్ల అధిపతిగా, కాకా వారసుడిగా పేరొంది ఈసారి ఎన్నికల్లో ఎలైగానే గెలుపొంది తమ వారసత్వాన్ని నిలుపుకోవాలనే తపనతో బరిలోకి దిగిన గడ్డం వివేక్ మధ్య పోటీ రసవత్తరంగా సాగింది. ఆ ఎన్నికల్లో ఇద్దరు ప్రత్యర్థులు హామీలు గుప్పించారు. అయితే, ఈ విషయంలో వివేక్ వెంకటస్వామి ఓ పెద్ద మేనిఫెస్టో నే ప్రకటించారు. ఇప్పటి వరకు చెన్నూరు నియోజకవర్గం వెనక బడిపోయిందని తాను అధికారంలోకి వస్తే నియోజకవర్గానికి ఏం చేయగలను అనే అంశంపై ప్రజల్లో ప్రచారం చేశారు. వాస్త వానికి ఆయన మేనిఫెస్టో చాలా పెద్దగానే ఉండింది. చెన్నూరు నియోజకవర్గం లో 40 వేల మంది యువకులకు ఉద్యోగాలు ఇప్పిస్తానని హామీ ఇవ్వడం మొదలుకుని, సింగరేణిలో భూగర్భ గనులు తీసుకువస్తానని ఇలా పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించా రు. అయితే, అయన ప్రకటించిన మేనిఫెస్టోలో ఇప్పటి వరకు ఒక్కటి కూడా అమలుకు నోచుకోకపోవడం గమనార్హం.

**అద్భుతమైన మేనిఫెస్టో,**

చెన్నూరు నియోజకవర్గానికి సంబంధించి పూర్తి స్థాయిలో మేనిఫెస్టో ఎంతో ఘనంగా రూపొందించి దానిని ప్రజల ముందు ఉంచారు. ప్రచారంలో వివేక్ వెంకటస్వామి, కాంగ్రెస్ పార్టీ నేతలు పెద్ద ఎత్తున ప్రచారం చేశారు. ఆ మేనిఫెస్టోలో ప్రధాన అంశంగా చెన్నూరు నియోజకవర్గంలో 40 వేల మంది యువకులకు ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పారు. సింగరేణి ఓపెన్ కాస్ట్‌లో, జైపూర్ పవర్ ప్లాంట్‌లో యువకులకు ఔట్సోర్సింగ్ ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. అదే సమయంలో సింగరేణి అనుబంధ పారిశ్రామిక సంస్థల ఏర్పాటు చేస్తామని, ఈ ప్రాంతంలో మైనింగ్ ఇన్స్టిట్యూట్ ఏర్పాటు, మందమర్రి, జైపూర్, చెన్నూరులలో మూడు స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లు, సిరామిక్స్ టైల్స్ ఇండస్ట్రీ అభివృద్ధి చేస్తామని, అగ్రిరీసెర్చ్ సెంట ర్ ఏర్పాటు చెప్పారు. అంతేకాకుండా, చెన్నూరు పట్టణంలో అగ్రికల్చర్ మినీ యూనివర్సిటీ ఏర్పాటుతో పాటు మందమర్రి, రామకృష్ణాపూర్ ఏరియాలో వంద పడకల ప్రభుత్వ దవాఖానలు నిర్మిస్తామని హామీ ఇచ్చారు. సింగరేణి ప్రాంతంలోని అన్ని ఏరియాల్లో ఇండ్ల పట్టాలు ఇప్పిస్తానని, సింగరేణిలో కొత్త భూగర్భ గనులను తీసుకొస్తానని, సింగరేణి కార్మికులకు ఇన్కమ్ టాక్స్ మాఫీతో పాటు సింగరేణిలో ఖాళీగా ఉన్న క్వార్టర్లను సింగరేణి కార్మికులకు అందజేస్తానని వెల్లడించారు. కాళేశ్వరం బ్యాక్ వాటర్ సమస్యకు కరకట్టలు నిర్మిస్తామని, ఏడాదిలో చెన్నూరు నియోజకవర్గంలో ప్రతి జర్నలిస్టుకు ఇండ్ల స్థలాలు ఇప్పిస్తానని సైతం హామీ ఇచ్చారు.
ఇలా ఇంకా చాలా హామీలు వెంకటస్వామి తన మేనిఫెస్టోలో పొందుపరిచారు.

## ఆర్మూర్‌లో కాంగ్రెస్ బిజెపి మధ్య రగడ

- రెండు పార్టీల మధ్య రచ్చ రచ్చ..
- కాంగ్రెస్ బిజెపి మధ్య ఫ్లెక్సీ వివాదం..
- నువ్వా నేనా అంటూ తోపూసులాట..
- ప్రోటోకాల్ లేదని ఇరు పార్టీల మధ్య ఘర్షణ..

**నిజామాబాద్ నవంబర్14(ప్రజాక్షేత్రం):**



ఆర్మూర్ లోని పెర్కిట్ మున్సిపల్ పరిధిలోని వడ్ల కేంద్రం వద్ద



ఉద్రిక్తత నెలకొంది.ప్రోటోకాల్ ప్రకారం అక్కడ ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలలో జిల్లా పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్,ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి ఫోటోలు లేకపోవడం కాంగ్రెస్, బిజెపి కార్యకర్తల మధ్య వాగ్వివాదం చోటుచేసుకునంది. బీజేపీ నాయకులు ఫ్లెక్సీ లను సైతం చింపి వేశారు. కాంగ్రెస్ బిజెపి మధ్య రగడ మీరు పార్టీల మధ్య తోపులాట అయ్యింది. దీన్ని గమనించిన కమిషనర్ పోలీసులు ఇరు పార్టీ కార్యకర్తలను సందాయించడంతో ప్రశాంతత నెలకొంది. అనంతరం మంత్రి జూపల్లి కృష్ణారావు వడ్ల కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. గొడవ సర్దుమనిగి ప్రశాంతత నెలకొంది.

## బాలల దినోత్సవం సందర్బంగా విద్యార్ధులకు బహుమతులు అందజేత

- బహుమతులు ఆందజేసినా సొసైటి చైర్మన్ మగ్గరి హన్మండ్లు

**నిజామాబాద్ నవంబర్:14(ప్రజాక్షేత్రం):**

నవిపేట్ మండలం నాళేశ్వర్ గ్రామంలో వివేకానంద గ్రంథాలయ యూత్ విబాగ్ ఆద్వర్యంలో ఈ రోజు నాళేశ్వర్ గ్రంథాలయంలో బాల బాలికలకు ఆటపోటిలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులను ఆందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సోసైటి చైర్మన్ మగ్గరి హన్మండ్లు మట్లాడుతు విద్యార్థులు క్రమశిక్షణ తో ఉంటే ఎద్దైనా సాధించగలరని, జీవితంలో ఒక పట్టుదలతో ముందుకు వేల్తేనే మనం అనుకున్నదీ సాదించగలుగుతాము అన్నారు,ప్రతి ఒక్కరు ఈ గ్రంథాలయం ద్వారా మీ మీ క్రమశిక్షణ తో ఉన్నతమైన పట్టుదలతో మంచి భవిష్యత్తును నిర్మించుకోవాలని కోరారు.ఈ సందర్భంగా సోసైటి చైర్మన్ ముందుకు వచ్చి గ్రంథాలయానికి




విరాళంగా సౌండ్ బాక్స్‌ను అందిస్తానన్నారు,మాజీ సర్పంచ్ ద్యాగ సరిన్ గ్రంథాలయానికి అవసరమయ్యే పుస్తకాలను తనవంతుగా ఆందిస్తాన్నారు,ఈ కార్యక్రమంలో వివేకానంద యవ విబాగ్ శేఖర్,రాకేష్,తదితరులు ఉన్నారు.

## దేశం మరువని దార్శనికుడు జవహర్ లాల్ నెహ్రూ..

- నేటి బాలలే రేపటి భవిష్యత్తు అని నమ్మిన మహనీయుడాయన...
- రేవంత్ రెడ్డి నాయకత్వంలో అభివృద్ధి పథంలో తెలంగాణ..
- 26 రోజులపాటు రాష్ట్రంలో ప్రజాపాలన విజయోత్సవాలు..
- నీలం మధు ముదిరాజ్



ప్రజాక్షేత్రం:

భారతదేశ తొలి ప్రధానిగా, రాజనీతిజ్ఞుడుగా దేశ అభివృద్ధికి పునాదివేసిన దేశం మరువని దార్శనికుడు పండిట్ జవహర్ లాల్ నెహ్రూ అని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. పండిత్ నెహ్రూ జయంతిని పురస్కరించుకొని గురువారం చిట్కుల్లోని నీలం మధు క్యాంప్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రిటిష్ పాలకుల కబంధ హస్తాల నుంచి విముక్తి కలిగిన భారత దేశ తొలి ప్రధానిగా దేశాన్ని అన్ని రంగాల్లో మహోజ్వల ప్రగతి సాధించేలా పాలన కొనసాగించారన్నారు. పంచవర్ష ప్రణాళికలను రూపొందించి ఆధునిక భారతం అభివృద్ధిలో దూసుకుపోయే విధంగా కృషి చేశారని కొనియాడారు. నేటి బాలలే రేపటి భవిష్యత్తు అని నమ్మిన నెహ్రూను చిన్నారులంతా ముద్దుగా చాచా నెహ్రూ అని సంబోధిస్తారని ఆ మహానేత జన్మదినాన్ని బాలల దినోత్సవంగా జరుపుకుంటున్నామని తెలిపారు. ఆ మహనీయుడు నెహ్రూ స్ఫూర్తితో తెలంగాణలో ప్రజా పాలన కొనసాగుతుందన్నారు. గత పాలకుల నిర్లక్ష్యంతో నిర్వీర్యమైన రంగాలను ముఖ్యమంత్రి రేవంత్ నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలనలో మళ్లీ అభివృద్ధి బాటలో పయనిస్తున్నాయన్నారు. ఏడాదిలో జరిగిన అభివృద్ధిని ప్రజాక్షేత్రంలో తెలియజేయడానికి నెహ్రూ జయంతి నుంచి 26 రోజులపాటు ప్రజాపాలన విజయోత్సవాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజా పాలన దినోత్సవంలో భాగంగా ప్రతి కాంగ్రెస్ పార్టీ సైనికుడు ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు కాంగ్రెస్ పార్టీ అభివృద్ధిని స్పష్టంగా వివరిస్తూ విరివిగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు.

## పారిశుద్ధ్య కార్మికులే నిజమైన హీరోలు

- పరిశుభ్రత జీవితంలో భాగం కావాలి.
- 5వ వార్డ్ కార్పొరేటర్ మొల్లి హేమలత.



మధురవాడ, నవంబర్ 14 (ప్రజాక్షేత్రం):

జీవితంలో పరిశుభ్రత ఒక భాగం కావాలని 5వ వార్డ్ కార్పొరేటర్ మొల్లి హేమలత అన్నారు. విజయవాడ నగరంలో ఇటీవల వచ్చిన వరదలలో సహాయక చర్యలలో నిమిత్తం విశాఖ నుండి జీవీఎంసీ సిబ్బంది విజయవాడ వెళ్లి యుద్ధ ప్రతిపాదికన సహాయక చర్యల్లో పాల్గొన్నారు. ఇందులో భాగంగా జీవిఎంసి 5వార్డు నుండి వరదలకు గురైన ప్రాంతంలో విశేష సేవలందించిన పారిశుధ్యకార్మికులకు జీవీఎంసీ కమిషనర్ పురుషులకు రెండు జతలు బట్టలు, స్త్రీలకు చీరలు బహుమతిగా అందించారు. కార్పొరేటర్ మొల్లి హేమలత సానిటరీ ఇన్స్పెక్టర్ కాకర శ్రీనివాస్ చేతుల మీదుగా సిబ్బందికి దుస్తులను పంపిణి చేశారు. కార్పొరేటర్ మొల్లి హేమలత మాట్లాడుతూఆరోగ్యాన్ని సైతం లెక్క చేయకుండా విజయవాడ వరదల్లో పని చేసిన జీవీఎంసీ సిబ్బందిని రియల్ హీరోలుగా అభివర్ణించారు. కార్యక్రమంలో భీమిలి నియోజకవర్గం బీసీ సెల్ అధ్యక్షులు నమ్మి శ్రీనివాస్, టిడిపి సీనియర్ నాయకులు జోగేశ్వర పాత్రో, కొత్తల శ్రీనివాస్, ప్రసాద్....జీఎంసీ సానిటరీ సెక్రటరీలు నరేష్, సంతోష్, సుధాకర్... జీవీఎంసీ శానిటరీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పండిట్ జవహర్లాల్ నెహ్రూ జయంతి వేడుకలు

దమ్మపేట నవంబర్ 14 (ప్రజాక్షేత్రం):



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గం దమ్మపేట మండ లం గొర్రెగుట్ట గ్రామం లో బాలల దినోత్సవం నవంబర్ 14 సందర్భంగా పండిట్ జవహర్లాల్ నెహ్రూ గారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన అశ్వారావుపేట నియోజకవర్గ యువ రాజకీయ నాయకులు వాడే వీరాస్వామి గారు...ఈ సందర్భంగా గా వాడే వీరాస్వామి గారు మట్లాడుతూ భారత స్వాతంత్ర్య సమరయోధుడు, బహుముఖ ప్రజ్ఞశీలి, గొప్ప రాజనీతిజ రాష్ట్రం అలహాబాద్ జిల్లా మెతిలాలలనెహ్రూ గారికి పిల్లలంటే మక్కువ తన ఖాళీ సమయం లో పిల్లల పై ప్రేమ ,ఆప్యాయ తల తో కలిసి మెలసి ఉండటం వల్ల పిల్లలు అంధరు నెహ్రూ ని "చాచా "తా తా అని పిలిచేవారు అని అన్నారు... భారతదేశం కి నెహ్రూ విశేషమైనా సేవలు అందించారు అని పంచవర్ష ప్రణాళికలు ద్వారా అన్నీ రంగాల్లో ప్రాముఖ్యత ఇల్లుచ్చారు అని ,అలీన విధానము, పంచశీల,విదేశాంగ విధానం వంటివి ముందుచూపు తో రూపకల్పన చేసిన గొప్ప దార్శనికుడు నెహ్రూ అని కొనియాడారు. నెహ్రూ జన్మదినం నవంబర్ 14 నాడు దేశ వ్యాప్తంగా జాతీయ బాలల దినోత్సవం జరుపుతామని అశ్వారావుపేట నియోజిక వర్గ యువ రాజకీయ నాయకులు వాడే. వీరాస్వామి గారు అన్నారు. ఈ కార్యక్రమం లో మిడియం. సత్యనారాయణ గారు పాల్గొన్నారు

# పుస్తక పఠనం ద్వారా బంగారు భవిష్యత్తు సిద్ధిస్తుంది

- 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ప్రారంభంలో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్
- లైబ్రరీలకు, పుస్తకాలకు దగ్గరవ్వాలని.. సోషల్ మీడియాకు దూరమవ్వాలని యువతకు పిలుపు



విశాఖపట్టణం, నవంబర్ 14 (ప్రజాక్షేత్రం):

పుస్తక పఠనం ద్వారా అజ్ఞానం తొలగిపోతుందని, పేదరికం కనుమరుగైపోతుందని, యువతకు బంగారు భవిష్యత్తు లభిస్తుందని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు. విద్యార్థులు, యువత లైబ్రరీలకు రావాలని, పుస్తకాలు చదవటం అలవాటుగా మార్చుకోవాలని, లక్ష్యాలను చేరుకోవాలని హితవు పలికారు. సూర్యాబాగ్ లోని జిల్లా కేంద్ర గ్రంథాలయంలో గురువారం ఏర్పాటు చేసిన 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ప్రారంభం కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. గ్రంథాలయాలు మనందరికీ దారిచూపే లైట్ హౌస్ లు లాంటివని అభివర్ణించారు. పేదరికాన్ని తొలగించి వెలుగురేఖలు నింపే సాధనాలుగా గ్రంథాలయాలు కీలకపాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ పుస్తకాలు చదవటం నిత్య అలవాటుగా మార్చుకోవాలని హితవు పలికారు. అలాగే బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని అదే ప్రాంగణంలోని నెహ్రూ చిత్రపటానికి కలెక్టర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. పిల్లలందరికీ బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. గ్రంథాలయ వారోత్సవాల ప్రారంభంలో భాగంగా వాటి ఆవశ్యకత, ఉనికి, ప్రయోజనాల గురించి కలెక్టర్ ఉపదేశించారు. పత్రికలు, పుస్తకాలు చదవటం ద్వారా ఎన్నో ప్రయోజనాలు కలుగుతాయని, జీవితంలో చీకటి తొలగిపోతుందని పేర్కొన్నారు. గ్రంథాలయాలను సరిగ్గా వినియోగంచుకొని యువత భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. అబ్దుల్ కలాం వంటి ఎంతో మంది మహనీయులు గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకున్నారని, పుస్తక పఠనానికి ప్రాధాన్యత ఇచ్చారని గుర్తు చేశారు. చాలా మంది యువత మొబైల్ వినియోగానికి ఎక్కువ సమయం వృథా చేసుకుంటున్నారని, అలా కాకుండా వారి సమయాన్ని పుస్తకాలు చదవడానికి, గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవటానికి వెచ్చించాలని సూచించారు. జిల్లాలోని అన్ని గ్రంథాలయల్లో ప్రధాన పత్రికలు, మంచి పుస్తకాలు అందుబాటులో ఉన్నాయని వాటిని సద్వినియోగం చేసుకోవాలని హితవు పలికారు. చెన్నైలోని అన్నా సెంట్రల్ లైబ్రరీ వద్ద ఎంతో మంది సివిల్ యాస్పిరెంట్స్ ఎక్కువ సమయాన్ని గడుపుతారని, వారి లక్ష్యాలను చేరుకుంటున్నారని గుర్తు చేశారు. చదువు ద్వారానే ఏదైనా సాధించుకోవచ్చని ఈ విషయాన్ని యువత గుర్తించి ముందుకు సాగాలని కలెక్టర్ హితవు పలికారు,

### ప్రభుత్వ ప్రోద్బలంతో లైబ్రరీల అభివృద్ధికి చర్యలు

రాష్ట్ర ప్రభుత్వం ప్రోద్బలం, విద్యాశాఖ మంత్రి సహకారంతో జిల్లాలోని గ్రంథాలయాలను అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఇటీవల మంత్రి స్థానికంగా ఉన్న లైబ్రరీలను సందర్శించారని, కొన్ని సూచనలు చేశారని గుర్తు చేశారు. ఆ మేరకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని, త్వరలోనే తగిన కార్యాచరణతో ముందుకెళ్తామని వివరించారు. అనంతరం కలెక్టర్ లైబ్రరీలోని అన్ని విభాగాలను సందర్శించారు. అక్కడ పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న విద్యార్థులతో మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎన్. ప్రేమ్ కుమార్, జిల్లా కేంద్ర గ్రంథాలయ కార్యదర్శి ఆర్.సి.హెచ్. వెంకటరావు, డివిజనల్ పీఆర్వో డి. నారాయణరావు, స్థానిక ఎంఈవోలు, గ్రంథాలయ సంస్థ అధికారులు, సిబ్బంది, అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

యూరో కిడ్స్ పాఠశాల ఆధ్వర్యంలో బాలల దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న

## కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్

సంగారెడ్డి జిల్లా నవంబర్ 14 (ప్రజాక్షేత్రం)

పటాన్చెరు నియోజవర్గం డివిజన్ పరిధిలోని యూరో కిడ్స్ పాఠశాల ప్రిన్సిపల్ మహేష్ ఆధ్వర్యంలో ఈరోజు పటాన్చెరువు లోని ముదిరాజ్ భవనంలో జరిగిన బాలల దినోత్సవ వేడుకలో పటాన్చెరువు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థిని, విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొన్న వారికి కార్పొరేటర్ మెట్టు






కుమార్ యాదవ్ చేతులమీదుగా జ్ఞాపికలను గుర్తు చేశారు. కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులు, అటువంటి పౌరులను తీర్చిదిద్దే గొప్ప దేవాలయాలు పాఠశాలలు అన్నారు. భారత ప్రథమ ప్రధాని శ్రీ జవహర్ లాల్ నెహ్రూ గారి జయంతి సందర్భంగా ఆయన ఎంతగానో ఇష్టపడే చిన్న పిల్లలకు గుర్తుగా బాలల దినోత్సవం జరపడం చాలా సంతోషకరమన్నారు. పిల్లలకు విద్యతో పాటు ఆట, పాటలు , సమాజం పట్ల బాధ్యత సమపాళ్లలో నేర్పించాలని కార్పొరేటర్ ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ పటాన్చెరు కార్పొరేటర్ శంకర్ యాదవ్ పాఠశాల ప్రిన్సిపాల్ మహేష్ తండ్రి బుచ్చయ్య , ఉపాధ్యాయులు, పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు

## పుస్తకాలు చదివించడంలో విశాలాంధ్ర దే అగ్రస్థానం...

- డిజిటల్ యుగంలో పుస్తకాలకు తగ్గని ఆదరణ...
- 23 వ విశాలాంధ్ర పుస్తక ప్రదర్శన ప్రారంభోత్సవ సభలో జీవీఎంసీ కమిషనర్ సంపత్ కుమార్...

విశాఖపట్నం, నవంబర్ 14(ప్రజాక్షేత్రం):




డిజిటల్ యుగంలో పుస్తకాలకు ఆదరణ తగ్గకుండా, అన్ని రకా ల పుస్తకాలను ఒకే చోట పెట్టి , పుస్తక ప్రియులను చదివించ డంలో విశాలాంధ్ర ఎనలేని కృషి చేస్తుందని జీవీఎంసీ కమిషనర్ పి. సంపత్ కుమార్ అన్నారు. 23వ పుస్తక మహోత్సవ ప్రదర్శ నను గురువారం ఉదయం టర్నర్ చౌల్ట్రీలో పూర్వపు ఉప కుల పతి వి బాల మోహన్ దాస్, సీపీఐ ఫ్లోర్ లీడర్ ఏ జే స్టాలిన్ , సీపీఐ జిల్లా కార్యదర్శి ఎం పైడిరాజు , విశాలాంధ్ర పబ్లిక్ సింగ్ హౌస్ డి జీ ఎం టి మనోహర్ నాయుడు ల కలసి ఆయన ప్రారంభించారు. అనంతరం పుస్తక మహోత్సవ ప్రాంగణంలో ఉన్న వివిధ రకాల పుస్తకాలను ఆయన తిలకించి, సమీక్షించారు. అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ భారత దేశంలో పుస్తకాల చదవడం సంఖ్య ఇంకా తగ్గలేదని, డిజిటల్ యుగం వైపు ఆసక్తి చూపుతున్నప్పటికీ పుస్తకాల పఠనంతో అనేక ప్రత్యే కతలు ఉన్నాయని చెప్పారు. విశాలాంధ్ర అభ్యుదయం భావనతో అందరికీ అందుబాటు ధరలలో ప్రత్యేక పుస్తక ప్రదర్శన నిర్వహించడం అభినందనీయమన్నారు. ఆచార్య బాల మోహన్‌దాస్ మాట్లాడుతూ పుస్తక ప్రదర్శన నేటితరం యువతకు ఎంతో దోహ దపడుతుందన్నారు. అన్ని రకాల అభిరుచులతో సోషల్ మీడియా, డిజిటల్ యోగం పరుగులు తీస్తున్న నేపథ్యంలో పుస్తకానికి ప్రాధాన్యత తగ్గ డం లేదని, పుస్తకాల్లో లోతైన విషయా లు తెలుసు కోవచ్చునని తెలిపారు. సభ అధ్యక్షులు ఏ జే స్టాలిన్ మాట్లాడు తూ విశాలాంధ్ర ప్రతి ఏటా పుస్తక ప్రదర్శన నిర్వహించి అన్ని పుస్తకాలు ఒకే చోట పుస్తక ప్రజలకు అందించడమే లక్ష్యంగా ఈ ప్రదర్శన డిసెంబర్ 10వ తేదీ వరకు నిర్వ హిస్తుందన్నారు. అక్షర అక్షరం అభ్యు దయం భావంతో సాహిత్య ప్రియులకు చేరువలో ఈ ప్రదర్శన ఉంటుందన్నారు విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్ డీజీఎం టి మనోహర్ నాయుడు మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల్లో విశాలాంధ్ర ప్రతి ఏటా పుస్తక ప్రదర్శ నల పేరిట పుస్తక ప్రజలకు దగ్గరవు తుందన్నారు. చిన్నపిల్లల దగ్గర నుంచి వృద్ధుల వరకు అన్ని రకాల అభిరుచు లతో ఒకే వేదిక వద్ద దొరికే పుస్తకాల ప్రపంచం ఈ ఎగ్జిబిషన్ లక్ష్యం అన్నారు. విశాఖ ప్రజలు ఈ పుస్తక ప్రదర్శనను వినియోగించు కోవాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో విశాలాంధ్ర బుక్ హౌస్ మేనేజర్ పి. ఏ రాజు, అరసం విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పల అప్పల రాజు, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి జి ఎస్ జే అచ్యుత రావు, ఇస్కాప్ రాష్ట్ర కార్యదర్శి టి ఎస్ సుకుమారన్, సాహితివేత్తలు వృద్ధుల కళ్యాణ రామారావు, మాటూరి శ్రీనివాస రావు, వెలమల సిమ్మన్న, సి ఎన్ క్షేత్ర పాల్, తెలుగు దండు సూరి, శేఖర్ మంత్రి ప్రభాకర్ , విశాలాంధ్ర బ్యూరో పి. రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## హలో మాల చలో సంగారెడ్డి మాలల ఆత్మీయ సమ్మేళన




సంగారెడ్డి జిల్లా నవంబర్ 14 (ప్రజాక్షేత్రం)

సంగారెడ్డి జిల్లా పట్టణంలో పి, ఎస్, ఆర్, గార్డెన్ మాలల ఆత్మగౌరవం హక్కులు రిజర్వేషన్లు పరిరక్షణకై ప్రతి ఒక్కరు ఒక సైనికున్నిల కదిలి రండి ముఖ్య అతిధులు వివేక్ ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు ఎమ్మెల్యే షాన్ రేంజర్ల రాజేష్ మందల భాస్కర్ స్పందించారు. మన మాలల ఆత్మీయ సమ్మేళన ప్రతి ఒక్కరి బాధ్యత వహించాలి శనివారం రోజు ప్రతి ఒక్కరు సమావేశం కు రావాలి పి ఎస్ ఆర్ గార్డెన్ సంగారెడ్డిలో మాలలతో నిండిపోవాలి ఈ సమావేశానికి మాల సామాజిక వర్గానికి చెందిన ఎమ్మెల్యేలు మాజీ ఎంపీటీసీలు మాజీ సర్పంచ్లు కార్మికులు అందరూ హాజరవుతున్నారు తప్పకుండా ప్రతి ఒకరు హాజరు కావాలి మన హక్కులను మనం కాపాడుకోవాల్సిన బాధ్యత మన మాలల అందరిపై ఉంది విద్యార్థి యువత కలిసికట్టుగా హలో మాల చలో సంగారెడ్డి మాలల ఆత్మీయ సమ్మేళనం విజయవంతం చేయగలరని కోరుతూ మాల మహానాడు హత్నూర మండల అధ్యక్షులు పలంచ రాజీవ్ గాంధీ ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ వార్డ్ మెంబర్ కంది ప్రభు అంబేద్కర్ యూత్ మాజీ అధ్యక్షులు పాలంచ సుధాకర్ నర్సింలు అమృతరావ్ మైపాల్ సంజీవ్ తదితరులు పాల్గొన్నారు

## పటాన్చెరు నియోజకవర్గ బొంతపల్లిలో దారుణ హత్య





సంగారెడ్డి జిల్లా నవంబర్ 14 (ప్రజాక్షేత్రం)

సంగారెడ్డి జిల్లా బొంతపల్లి విరభద్రనగర్ కాలనిలో తల్లి కొడుకును నడిరోడ్డుపై కత్తితో పొడిచిన హంతకుడు నాగరాజు 30సం, బీహార్ రాష్ట్రనికి చెందినవ్యక్తి మృతులు తల్లి కొడుకు సరోజదేవి 50సం,,అనిల్ 30సం ఉత్తరప్రదేశ్ రాష్ట్రనికి చెందినవారు పాతగొడవలే కారణం అంటున్న స్థానికులు తన 2సంవత్సరాల కొడుకు చావుకి కారకులు వీళ్ళేఅని కక్ష పెంచుకొని హత్యాచేసిన హంతకుడు నాగరాజుఇరు కుంటుంబాలు ఇరుగుపొరుగు వారు సమాచారం అందుకున్న పోలీసులు హంతకుడిని పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించామన్నారు.



ప్రజాక్షేత్రం PRAJA KSHETRAM

శుక్రవారం 15 నవంబర్ 2024

# ఏఐఎస్ఎఫ్ 49వ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

- విశాఖ ప్రభుత్వ డిగ్రీ మహిళా కళాశాల వద్ద విద్యార్థులతో మహాసభల వాల్ పోస్టర్లు విడుదల
- భగత్ సింగ్ నేషనల్ ఎంప్లాయిమెంట్ గ్యారంటీ యాక్ట్ ను అమలు చేయాలి
- ఏ.ఐ.ఎస్.ఎఫ్ విశాఖ జిల్లా కార్యదర్శి యు.నాగరాజు.




**విశాఖపట్నం, నవంబర్ 14(ప్రజాక్షేత్రం):**

రాష్ట్రంలో విద్యారంగ సమస్యలను సుదీర్ఘంగా ఈ మహాసభల్లో చర్చించి ఉద్యమాలకు సన్నదమవ్వడం కోసమే ఈ మహాసభలు ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు.ప్రధానంగా రాష్ట్రంలో ఉన్న కేంద్ర విశ్వ విద్యాలయాల పట్ల చిన్నచూపు చూడడం సరైనది కాదు రాష్ట్రం విభజన నేపథ్యంలో రాష్ట్రానికి మూడు విశ్వవిద్యాలయాలు కేంద్ర సంస్థల స్వయం ప్రతిపత్తి గల సంస్థలు 20 రావడం జరిగింది అలాగే విద్యలనగరంగా పేరుగాంచిన విజయనగరంలో స్వతంత్ర సంగ్రామం లో ఉజ్వల చరిత్ర కలిగిన ఏఐఎస్ఎఫ్ 49వ రాష్ట్ర మహాసభలు నవంబర్ 27 నుంచి 30 వరకు జరుపుకోవడం విశేషం అన్నారు.ప్రజాస్వామిక దేశంలో అందరికీ విద్యా ,వైద్యం,ఉపాధి అవకాశాలు కల్పించాలని %ూ×ూఖీ% పోరాటం చేస్తుందని విజయనగరం జిల్లాలో మహాకవి గురజాడ, శ్రీశ్రీ,, నారాయణ బాబు, చాసో, వంటి సాహిత్య వేత్తలు కు నిలయమైనటువంటి విజయనగరంలో మహాసభలు నిర్వహించడం ద్వారా వారి స్ఫూర్తితో ముందుకు పోవాలని సూచించారు నవంబర్ 27న జరిగే బహిరంగ సభ విద్యార్థులు ప్రదర్శన భారీ ఎత్తున జరుగుతుందని ఈ బహిరంగ సభకు ఏఐఎస్ఎఫ్ ఆల్ ఇండియా నాయకత్వం పాల్గొంటుందని విద్యార్థులందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారుదేశంలో రాష్ట్రంలో విద్యా వ్యతిరేక విధానాల పైన పోరాటం చేస్తున్న ఏకైక విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ అని దేశ చరిత్రలోనే అశేష త్యాగాలతో పోరాటంలో పాల్గొన్న విద్యార్థి సంఘం అని నూతన జాతీయ విద్యా విధానం రద్దు చేయాలని , ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలలో సమస్యలు పరిష్కారం చేయాలని అనేక పోరాటాల్లో ఏఐఎస్ఎఫ్ ముందు ఉంది అని ఈ తరుణంలో విజయనగరంలో జరుగుతున్న 49వ రాష్ట్ర మహాసభలు అనేక తీర్మానాలకు, నూతన నాయకత్వానికి ఉత్తేజం నింపే వేదిక కాబోతుందని మహాసభ జయప్రదంలో అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమం లో ఏఐఎస్ఎఫ్ సమితి సభ్యులు వర,భవాని, కార్యకర్తలు మాధవి, హేమంత్,రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారుఏఐఎస్ఎఫ్ 49వ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండిలి

**విశాఖ ప్రభుత్వ డిగ్రీ మహిళా కళాశాల వద్ద విద్యార్థులతో మహాసభల వాల్ పోస్టర్లు విడుదల**

భగత్ సింగ్ నేషనల్ ఎంప్లాయిమెంట్ గ్యారంటీ యాక్ట్ ను అమలు చేయాలి ఏ.ఐ.ఎస్.ఎఫ్ విశాఖ జిల్లా కార్యదర్శి యు.నాగరాజు.ఈ సందర్భంగా యు. నాగరాజు మాట్లాడుతూ..రాష్ట్రంలో విద్యారంగ సమస్యలను సుదీర్ఘంగా ఈ మహాసభల్లో చర్చించి ఉద్యమాలకు సన్నదమవ్వడం కోసమే ఈ మహాసభలు ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు.ప్రధానంగా రాష్ట్రంలో ఉన్న కేంద్ర విశ్వవిద్యాలయాల పట్ల చిన్నచూపు చూడడం సరైనది కాదు రాష్ట్రం విభజన నేపథ్యంలో రాష్ట్రానికి మూడు విశ్వవిద్యాలయాలు కేంద్ర సంస్థల స్వయం ప్రతిపత్తి గల సంస్థలు 20 రావడం జరిగింది అలాగే విద్యలనగరంగా పేరుగాంచిన విజయనగరంలో స్వతంత్ర సంగ్రామం లో ఉజ్వల చరిత్ర కలిగిన ఏఐఎస్ఎఫ్ 49వ రాష్ట్ర మహాసభలు నవంబర్ 27 నుంచి 30 వరకు జరుపుకోవడం విశేషం అన్నారు.ప్రజాస్వామిక దేశంలో అందరికీ విద్యా ,వైద్యం,ఉపాధి అవకాశాలు కల్పించాలని %ూ×ూఖీ% పోరాటం చేస్తుందని విజయనగరం జిల్లాలో మహాకవి గురజాడ, శ్రీశ్రీ,, నారాయణ బాబు, చాసో, వంటి సాహిత్య వేత్తలు కు నిలయమైనటువంటి విజయనగరంలో మహాసభలు నిర్వహించడం ద్వారా వారి స్ఫూర్తితో ముందుకు పోవాలని సూచించారు నవంబర్ 27న జరిగే బహిరంగ సభ విద్యార్థులు ప్రదర్శన భారీ ఎత్తున జరుగుతుందని ఈ బహిరంగ సభకు ఏఐఎస్ఎఫ్ ఆల్ ఇండియా నాయకత్వం పాల్గొంటుందని విద్యార్థులందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారుదేశంలో రాష్ట్రంలో విద్యా వ్యతిరేక విధానాల పైన పోరాటం చేస్తున్న ఏకైక విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ అని దేశ చరిత్రలోనే అశేష త్యాగాలతో పోరాటంలో పాల్గొన్న విద్యార్థి సంఘం అని నూతన జాతీయ విద్యా విధానం రద్దు చేయాలని , ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలలో సమస్యలు పరిష్కారం చేయాలని అనేక పోరాటాల్లో ఏఐఎస్ఎఫ్ ముందు ఉంది అని ఈ తరుణంలో విజయనగరంలో జరుగుతున్న 49వ రాష్ట్ర మహాసభలు అనేక తీర్మానాలకు, నూతన నాయకత్వానికి ఉత్తేజం నింపే వేదిక కాబోతుందని మహాసభ జయప్రదంలో అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమం లో ఏఐఎస్ఎఫ్ సమితి సభ్యులు వర,భవాని, కార్యకర్తలు మాధవి, హేమంత్,రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు



**ములకపల్లి నవంబర్ 14(ప్రజాక్షేత్రం):**

ములకలపల్లి మండలంలోని జగన్నాథపురం జిల్లా పరిషత్ పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయుల పాత్రలు పోషించి తరగతి గదులలో పాఠాలను బోధించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యా యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా బాలల దినోత్సవం

- నేటి బాలలే రేపటి పౌరులు



**పెద్దేముల్ నవంబర్ 14(ప్రజాక్షేత్రం):**

బండపల్లి ప్రాథమిక పాఠశాలలో గురువారం ఘనంగా బాలల దినోత్సవం నిర్వహించారు. ఈ క్రమంలో పాఠశాలలో చదివే విద్యార్థులు, ఉపాధ్యాయులుగా మారి పిల్లలకు తరగతులు బోధించారు. అనంతరం విద్యార్థులకు వ్యాసరచన, క్విజ్ ఇతరాత్ర సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు అంజిలప్ప మాట్లాడుతూ..భారతదేశ తొలి ప్రధాన మంత్రి జవహర్ లాల్ నెహ్రూ.. పుట్టిన రోజు సందర్భంగా, ప్రతి సంవత్సరం నవంబర్14న బాలల దినోత్సవం నిర్వహించడం ఆనవాయితి అని ఆయన అన్నారు.నెహ్రూను పిల్లలు చాచానెహ్రూ అని సంబోధించేవారు అని అన్నారు.నెహ్రూకు పిల్లలన్న, గులాబీలన్న ఎంతో మక్కువ అని పేర్కొన్నారు.ఈ సందర్భంలో విద్యార్థులు చదివేటప్పుడు ఉల్లాసంతో, ఉత్సాహంతో.. ఆడుతూ పాడుతూ ప్రశాంతమైన వాతావరణాన్ని ఏర్పాటు చేసుకొని చదవాలని సూచించారు. విద్యార్థులు చదివేటప్పుడు కేవలం జ్ఞానం కోసం మాత్రమే కాకుండా,సమాజాన్ని తీర్చిదిద్దే విధంగా, ప్రతి విద్యార్థి చదవాలని విద్యార్థులకు ఆయన బోధించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు.. ఆంజనేయులు, జ్యోతి, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల అభిప్రాయాలు అభిరుచులను గౌరవించాలి ఎమ్మెల్యే జారె



**దమ్మపేట నవంబర్ 14 (ప్రజాక్షేత్రం):**

భారత తొలిప్రధాని శ్రీ జవహర్ లాల్ నెహ్రూ గారి జయంతిని పురస్కరించుకొని బాలల దినోత్సవం సందర్భంగా అశ్వారావుపేట నియోజకవర్గ విద్యార్థినీ విద్యార్థులకు బాలబాలికలకు స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ గారు శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం ప్రసంగిస్తూ విద్యార్థుల అభిప్రాయాలు నిర్ణయాలను గౌరవిస్తూ వారిపై ఒత్తిడి లేకుండా సంతోషకరమైన జీవితాన్ని అందించాలని పిల్లలతో కలిసి మెరుగైన సమాజం కోసం కృషి చేసి వారికి బంగారు భవిష్యత్తు అందించాలన్నారు అనంతరం గండుగులపల్లి యుపియస్ పాఠశాలను సందర్శించి విద్యార్థులతో సరదాగా గడిపి మిఠాయిలు పంచిపెట్టి విద్యార్థులను దీవించారు..

కాసాల శివారిలో కల్లు దుకాణాన్ని ధ్వంసం చేసిన

## దౌల్తాబాద్ గౌడ సంఘం నాయకులు

- దుకాణం కావాలా నీ ప్రాణం కావాలా దౌల్తాబాద్ గౌడ్స్ బెదిరింపులు



**సంగారెడ్డి జిల్లా నవంబర్ 14 (ప్రజాక్షేత్రం)**

సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం కాసాల గ్రామంలో శివారులో కాసాల గ్రామస్తుడైన బాన్సువాడ లక్ష్మీనారాయణ గౌడ్ అనే వ్యక్తి కల్లు దుకాణం గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్మించామని ఆయన తెలిపారు తన కల్లు దుకాణంపై దౌల్తాబాద్ గౌడ సంఘం దుండగులు తన దుకాణాన్ని ధ్వంసం చేసి తనపై దురుసుగా మాట్లాడుతూ అనేక బూతు మాటలతో తిడుతూ దుకాణం కావాలానీ ప్రాణం కావాలా అని బెదిరిస్తూ తన దుకాణాన్ని ధ్వంసం చేశారు వీళ్లపై కఠినమైన చర్యలు తీసుకోవాలని హత్నూర పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాది ఇవ్వడం కూడా జరిగిందని తెలిపారు. దుకాణానికి ఎక్సైజ్ ఆఫీసర్ లే స్థలాన్ని చూయించి పర్మిషన్ ఇచ్చారని బాన్సువాడ లక్ష్మీనారాయణ గౌడ్ తెలిపారు.



**ఆధునిక టెక్నాలజీతో అంగన్వాడీ సెంటర్ నిర్మాణం**



**ములకలపల్లి నవంబర్ 14 (ప్రత్యక్షేత్రం):**

ములకలపల్లి మండలం పాతగంగారం అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించిన బాలల దినోత్సవంలో ముఖ్యఅతిధిగా అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ గారు పాల్గొని విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు వీక్షించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ ఇకమీదట నిర్మించబోయే అంగన్వాడీ కేంద్రాలు అన్ని వసతులు సౌకర్యాలతో విద్యార్థులకు ఆకర్షణీయంగా ఉండేందుకు తాను గతంలో కేరళ రాష్ట్రంలో ఆధునికంగా ఉన్న అంగన్వాడీ సెంటర్లను పరిశీలించానని ఆ విధంగా మన నియోజకవర్గంలో నిర్మించటానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంతరెడ్డి గారిని ఒప్పించి జిల్లా కలెక్టర్ గారి ఆమోదంతో త్వరలో రాష్ట్రంలో మొదటిసారిగా మన నియోజకవర్గ వ్యాప్తంగా కేరళ టెక్నాలజీతో అంగన్వాడీ సెంటర్లు నిర్మిస్తున్నామన్నారు అలాగే అంగన్వాడీ కేంద్రాల అభివృద్ధికి వసతుల కల్పనకు నిధుల కోసం ప్రతిపాదనలు పంపించామని నిధులు సమీకరించిన వెంటనే అంగన్వాడీ కేంద్రాలపై ప్రత్యేక శ్రద్ధ చూపించి వసతులు మెరుగుపరుస్తామన్నారు అనంతరం విద్యార్థులకు బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపి విద్యార్థుల అభిరుచు లకు అనుగుణంగా మంచి కార్యక్రమం నిర్వహించినందుకు ఐసిడిఎస్ సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఐసిడిఎస్ అధికారులు అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నార్ను

## ఖాళీగా ఉన్న పాత ఎమ్మార్వో ఆఫీస్ భవనాన్ని గ్రంథాలయంగా మార్చాలని(కేటాయించాలని) MRO గారికి వినతి పత్రం



**దమ్మపేట నవంబర్ 14 (ప్రజాక్షేత్రం):**

మండల కేంద్రంలో లో ఖాళీగా ఉన్నటువంటి పాత ఎమ్మార్వో ఆఫీస్ భవనాన్ని గ్రంథాలయానికి కేటాయించాలని ఎమ్మార్వో గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగినది,అందరికీ అనుకూలంగా అందుబాటులో మెయిన్ సెంటర్లో ఎంతో కాలం నుంచి నిరుపయోగంగా ఉన్నటువంటి పాత ఎమ్మార్వో ఆఫీస్ భవనాన్ని గ్రంథాలయంగా మార్చినట్లయితే అందరికీ అందుబాటులో ఉంటూ విద్యార్థులకు,సీనియర్ సిటిజన్స్ కు,ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని,కావున దీనిపై పై అధికారులతో చర్చించి గ్రంథాలయానికి కేటాయించాలని ఎమ్మార్వో గారిని కోరడం జరిగినది

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి: ఎంఈఓ

- పిల్లలకు చదువుతోపాటు సంస్కారం ప్రధానమైంది.
- విద్యార్థులలో ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసేలా ఉపాధ్యాయులు కృషి చేయాలి.




**పెద్దేముల్ నవంబర్ 14(ప్రజాక్షేత్రం):**

విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని మండల విద్యా అధికారి నర్సింగ్ రావు ఉపాధ్యాయులకు ఆదేశించారు. గురువారం మండల పరిధిలోని ఆత్కూర్ ఎంపీపీఎస్ ప్రభుత్వ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ క్రమంలో పాఠశాలలోని విద్యార్థులను కలిసి, పాఠశాలలో సదుపాయాలు తరగతి గదుల నిర్వహణ, తదితర అంశాలను ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ.. విద్యార్థులకు ముఖ్యమైనది చదువుతోపాటు సంస్కారాన్ని నేర్పించాల్సిన బాధ్యత మొదటగా గురువుల పైన ఉంటుందని స్పష్టం చేశారు. ఉపాధ్యాయులు విద్యార్థుల యొక్క సృజనాత్మకతను, సామర్థ్యాలను పెంచే విధంగా కృషి చేయాలని గుర్తు చేశారు. అదేవిధంగా విద్యార్థులు ఒక శాస్త్రీయమైన విధానంతో చదువుకునే విధంగా ప్రోత్స హించాలని ఆయన అన్నారు.ఈ సందర్భంలో.. డిసెంబర్ 4న నిర్వహించబడే జాతీయ సర్వే సాధన పరీక్షలకు, విద్యార్థులను సంసిద్ధం చేయాలని ఆయన తెలిపారు.కాగా విద్యార్థులకు మధ్యాహ్నం వడ్డించే భోజనంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని సూచించారు. ఈ నేపథ్యంలో ఉపాధ్యాయులు క్రమం తప్పకుండా సమయపాలన పాటించాలని ఆదేశించారు.

## నేటి బాలలే రేపటి భావి భారత పౌరులు

- మంచి భవిష్యత్తుకు పునాది వేసేలా బాల్యం ఉండాలి....
- ట్రస్మా జిల్లా అధ్యక్షులు డాక్టర్ కోడి శ్రీనివాసులు



**నాంపల్లి నవంబర్ 14(ప్రజాక్షేత్రం):**

స్థానిక గాంధీజీ ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు బాలల దినోత్సవ వేడుకలను గురువారం నాడు ఘనంగా నిర్వహించారు. ట్రస్మా జిల్లా అధ్యక్షులు, గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు ముఖ్య అతిథిగా పాల్గొని నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి బాలలే రేపటి భావి భారత పౌరులని చాచా నెహ్రూ వ్యాఖ్యలను విద్యార్థులకు సూచించారు. మంచి భవిష్యత్తుకు పునాది వేసేలా బాల్యం ఉండాలని ఆయన పేర్కొన్నారు. దేశాన్ని ఉన్నతంగా తీర్చిదిద్దేందుకు విద్యార్థులందరూ మంచి లక్ష్యాలతో ముందడుగు వేయాలని పిలుపునిచ్చారు. దేశానికి స్వాతంత్రం తెచ్చిన మహాత్మా గాంధీ, జవహర్ లాల్ నెహ్రూ వంటి ఎందరో మహనీయుల త్యాగాలను పిల్లలకు వివరించారు. ప్రపంచంలో ఉత్తమ శక్తిగా ఎదిగే అవకాశం మన దేశానికే ఉందని అన్నారు. మహనీయుల ఆశయాలు, ఆలోచనలను విద్యార్థుల అలవర్చుకోవాలని సూచించారు. అన్ని రంగాలలో, దేశ పురోగాభివృద్ధిలో బాలలు భాగస్వామ్యం కావాలని తెలిపారు. బాలల దినోత్సవాన్ని పిల్లల హక్కులు, సంక్షేమం మరియు విద్యను ప్రోత్సహించడానికి అంకితం చేయబడిందని తెలిపారు. దేశ నాయకుల వేషధారణలో చిన్నారులు అలరించారు. వారు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్లు కర్నాటి నాగరాజు, సరికొండ వెంకన్న, ప్రిన్సిపల్ వెంకటేశ్వర్లు, చిలుకూరి రామేశ్వరి, తరుణ్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## నేటి బాలలే రేపటి పౌరులు

- పిల్లల ఉన్నత చదువులకు తల్లిదండ్రుల ప్రోత్సాహం తప్పనిసరి.




**పెద్దేముల్ నవంబర్ 14(ప్రజాక్షేత్రం):**

నేటి బాలలే రేపటి పౌరులు, విద్యార్థుల ఉన్నత చదువుల కోసం తల్లిదండ్రుల ప్రోత్సాహం కీలకమని శ్రీవాణి పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపాల్ అన్నారు. గురువారం శ్రీవాణి ప్రాథమిక పాఠశాలలో బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ క్రమంలో విద్యార్థులకు వివిధ రకాల ఆట పోటీలు నిర్వహించి విద్యార్థులను ఉత్తేజపరిచారు. అనంతరం వ్యాసరచన పోటీలు నిర్వహించి, ఉత్తమ ప్రదర్శన కనబరిచిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను ఆయన చేతుల మీదుగా ప్రధానం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుతోపాటు ఆటల్లో కూడా రాణించాలని సూచించారు. నెహ్రూకు చిన్నపిల్లలు అంటే ఎంతో ప్రేమ అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కులగనన సర్వేలో మాకు న్యాయం చేయండి



నిజామాబాద్ నవంబర్:14(ప్రజాక్షేత్రం):

ఆర్మూర్ పట్టణ కేంద్రంలో జిల్లా కమిటీ అధ్యక్షులు సుంకరవల్లి సాయన్న ఆధ్వర్యంలో డివిజన్ అధికారిని కలవడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్మూర్ డివిజన్ పరిధిలో చేపూర్,వేల్పూర్,మోతే,కలిగోట్, తోర్లికొండ, అమీనాపూర్,కొత్తపల్లి గ్రామాలలో నిజమైన గోసంగిలో ఉన్నారు. మిగతా గ్రామాలలో బేడ బుడగ జంగానికి సంబంధించిన వారు. వాళ్లు నిజమైన గోసంగిలు కారు అని తెలియజేయునైనది. వారు ఇప్పుడు జరగబోయే కులగననలో బేడ బుడగ జంగం కులము పేరు వ్రాయించుకోవాలి ఉన్నారు. ఆర్మూర్ డివిజన్ పరిధిలోని మండలాలకు ఆర్డిఓ ద్వారా డి సి ఎస్ సి కమిటీ కొరకు లేక ద్వారా నివేదికను పంపించామని కావున సమస్త తాసిల్దార్ లో త్వరగా పంపిస్తే డి సి ఎస్ సి కమిటీ ఏర్పాటు అవుతుందని ఉన్నారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు శంకరపల్లి సాయన్న,అధ్యక్షులు మల్లెల సాయిచరణ్,ప్రధాన కార్యదర్శి అంకంపల్లి మోహన్, సుదర్శన్ ,ధర్మపురి,ప్రచార కార్యదర్శి అంకంపల్లి వెంకట్, మల్లేష్, నర్సయ్య,శశి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## చావనైనా చస్తా.. ఆ పని చేయను

- రైలు పట్టాలపై తలపెట్టి బాధితుడి ఆవేదన



నరసారావుపేట నవంబర్ 14 (ప్రజాక్షేత్రం):

చావనైనా చస్తా అంటూ రైలు పట్టాలపై తలపెట్టి నరసారావుపేటకు చెందిన వలి అనే బాధితుడు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. నరసారావుపేట సీఐ రామకృష్ణ, కానిస్టేబుల్ బాబు తనను వేధిస్తున్నారని, తనకు చావే శరణ్యమని వాపోతూ వీడియో రికార్డు చేసి సోషల్ మీడియాలో పోస్టు చేశారు. సీఎం చంద్రబాబుతో పాటు మంత్రి నారా లోకేశ్, పల్నాడు జిల్లా కలెక్టర్, ఎస్పీకి పంపాలని విజ్ఞప్తి చేశారు. తన చావుకు కారణమని సీఐ రామకృష్ణనే కారణమంటూ ఆవేదన వ్యక్తం చేశారు.

మదార్ వలి చెప్పిన ప్రకారం..

“నాపేరు మదార్ వలి. నరసరావుపేట సీఐ, కానిస్టేబుల్ బాబు రెండు రోజులుగా నాకు ఫోన్లు చేసి టార్చర్ చేస్తున్నారు. మస్తాన్ బాజీ అనే వ్యక్తి దొంగ బండ్ల తాకట్టు వ్యవహారంలో దొరికారట. ఆ కేసులో బాజీని బాగా కొట్టి నా పేరు చెప్పించారు. దానికి సంబంధించి నన్ను రూ. 5 లక్షలు డిమాండ్ చేశారు. ఈ కేసుతో తనకు సంబంధంలేదని చెప్పినా వినడం లేదు. నాపై కేసులు పెడతామని బెదిరించారు. డబ్బులు ఇవ్వాలని ఊరి బయట నాతో కానిస్టేబుల్ బాబు మాట్లాడారు. నేను ఇవ్వను అని చెప్పా. 12 దొంగ బండ్లకు సంబంధించి నీపై కేసు రాశాం. డబ్బులు ఇవ్వాల్సిందేనన్నారు. ఆ కేసుతో నాకు సంబంధంలేదని, చావనైనా చస్తా కానీ ఒక్క రూపాయి కూడా ఇవ్వనని చెప్పా. దీంతో నన్ను వేధిస్తున్నారు. నాకు చావుకు కారణం సీఐ రామకృష్ణ, కానిస్టేబుల్ బాబు.” అని వలి ఆవేదన వ్యక్తం చేశారు.

# విద్యార్థులలో పరివర్తన ముఖ్యం

- జివిఎల్ పద్మ ఐ ఎన్ టి యు సి ఉమెన్ సెల్ ప్రెసిడెంట్
- బాలల దినోత్సవం సందర్భంగా చిన్నారులలో ఉన్నత మార్పు కోసం వారం రోజులుగా సేవలందించిన స్వచ్ఛంద సంస్థ



విశాఖ, నవంబర్ 14 (ప్రజాక్షేత్రం):

ప్రజా ఫోకస్ గాజువాక నియోజకవర్గం బాలల దినోత్సవం సందర్భంగా ఐ.ఎన్ టి.యు.సి ఉమెన్ సెల్ ప్రెసిడెంట్, స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు జీవీఎల్ పద్మ బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ద ఇండియన్ మహిళా ఫౌండేషన్ ఆధ్వర్యంలో గత వారం రోజులుగా చేస్తున్న సేవలు తెలియజేశారు. ఆ వివరాలు ఈ విధంగా ఉన్నాయి. ప్రభుత్వ ప్రైవేటు పాఠశాల విద్యార్థినీ విద్యార్థులలో పరివర్తన మార్పు రావాలని స్వచ్ఛందంగా సెల్ ఫోన్ల ఉపయోగాన్ని అరికట్టి, ఉన్నత అంశాలతో ఉన్నతంగా ఎలా మెలగాలో స్వచ్ఛంద సంస్థ ఇండియన్ మహిళా ఫౌండేషన్ కార్యవర్గం సవాయుక్తమైందని ఫౌండర్ వ్యవస్థాపకులు జీవీఎల్ పద్మ అన్నారు. ఈ క్రమంలో తమ కార్యవర్గం స్వయంగా చిన్నారుల దగ్గరికి వెళ్లి అవగాహన కల్పించామని జీవీఎల్ పద్మ కొనియాడారు. బాల్యం అనేది ఆటపాటలతో చక్కని చదువులతో తల్లిదండ్రులకు గొప్ప పేరు వచ్చే విధంగా మసులుకోవాలని ఆమె అన్నారు. విలువలతో కూడిన విద్య రేపటి భావి భారత పౌరులుగా తీర్చిదిద్దడానికి ఒక మూలమని ఆమె అభిప్రాయపడ్డారు. భారతదేశ తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ జయంతి పురస్కరించుకొని ఆయనకి చిన్నపిల్లలు అంటే ఎంత ప్రీతివంతమైనదో తెలియపరుస్తూ ఆయన జన్మదినాన్ని బాలల దినోత్సవం గా జరుపుకుంటామని ఆమె అన్నారు. ప్రతి ఇంటిలో నేటి తరం యువత మరియు చిన్నారులు సెల్ ఫోన్ కి ఎడిట్ అయిపోతున్నారని అలాంటి సంస్కృతి కి స్వస్తి పలకాలని ఆమె తెలియజేశారు. తల్లిదండ్రులు కష్టపడి ఉన్నదాంట్లో ఉన్నతంగా తమ పిల్లలు ఎదగాలని రేయింబవుళ్ళు కష్టపడుతూ తమ చదువులకి హార్దికంగా తోడ్పడుతున్నారు అని అలాంటి తల్లిదండ్రులకు చేయూత గా చిన్నారులు మసులుకోవాలని చిన్నారులకు తెలియజేశామని ఆమె అన్నారు. తమ కార్యవర్గం గత వారం రోజులుగా విశాఖలో నలుమూలల ఉన్న పాఠశాలల్లో మరియు పబ్లిక్ ఏరియాలలో చిన్నారులను కలిసి బాలల దినోత్సవం శుభాకాంక్షలు తెలుపుతూ మిఠాయిలు పంచి పెడుతూ వాళ్లతో కమిట్మెంట్ ప్రామిస్ చేయించామని ఇకపై పిల్లలు మొబైల్ ఫోన్లు ఉపయోగించకుండా తల్లిదండ్రులకు ఉపయోగపడే విధంగా కార్యాచరణను మరియు వివిధ క్రీడా పోటీలలో పాల్గొంటామని పలువురు విద్యార్థులు ప్రామిస్ చేశారని జీవీఎల్ పద్మ తెలిపారు. కార్యక్రమంలో భీమిలి ప్రతినిధి పోలమ్మ, గౌరీ,సత్య సీత ,డిఎన్ఎస్ భవాని, రాణి, జ్యోతి, సిహెచ్ వాణి, మీడియా విభాగం మనోహర్ ,దుర్గాప్రసాద్, మల్లేశ్వరరావు, ప్రచార విభాగం బలివాడ కన్నబాబు, తదితరులు పాల్గొన్నారు.

## డిసెంబర్ 7 నుంచి చిన్న జీయర్ స్వామిచే

## విశాఖలో గీతా జయంతి వేడుకలు

విశాఖపట్నం, నవంబర్ 14,(ప్రజాక్షేత్రం):

ఈ ఏడాది గీతా జయంతి వేడుకలను ప్రముఖ ఆధ్యాత్మిక ఆచార్యుల త్రిదండి చిన్న జీయర్ స్వామివారి చే విశాఖ పట్నం లో వైభవంగా జరుపుతున్నట్టు వికాస తరంగిణి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు ఎం ఎస్ ఎస్ ఆర్ వర్మ తెలియ చేసారు. గురు వారం విశాఖలో నిర్వహించిన నిర్వాహక ఏర్పాట్లలో ఆయన కార్యక్రమాలను వివరించారు. డిసెంబర్ 7 వ తేదీ నుంచి డిసెంబర్ 11 వ తేదీ వరకూ విశాఖపట్నం లోని సీతమ్మదార రైతు బజార్ దగ్గరలోని వర్మ కాంప్లెక్స్ ప్రాంగణంలో జరుగు తాయన్నారు. 11 వ తేదీ గీతా జయంతి పురస్కరించు కుని ఉదయం నుంచి భక్తులందరితో కలిసి జీయర్ స్వామి నిర్వ హణ లో సామూహిక గీతా పారాయణ జరుగుతుందన్నారు. వారిజ ఆశ్రమ నిర్వాహక ఆచార్యులు ముడుంబై శ్రీకాంత్ మాట్లాడుతూ మానవ కళ్యాణం కోసం నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో హైంద వ ధర్మం కోసం పాటించే వారు అందరూ పాల్గొనవలసిందిగా ఆహ్వానించారు. ప్రతి రోజూ ఉదయం స్వామివరిచే తీర్థ గోష్ఠి ఉంటుందన్నారు. ఉదయం, సాయంత్రం వేళల్లో స్వామి వారిచే గీతామృత సారం ప్రవచనం ఉంటుందని తెలిపారు. సాయంత్రం సామూహిక శ్రీ విష్ణు సహస్రనామ పారాయణ భక్తులతో కలిసి స్వామివారు నిర్వహిస్తారని తెలియచేశారు. వైభవ వేంకటేశ్వర



స్వామి దేవాలయ ప్రధాన అర్చకులు శేషాచార్యులు మాట్లాడుతూ డిసెంబర్ 10 వ తేదీన స్వామి వారిచే ఆసక్తి ఉన్న భక్తులకు మంత్రోపదేశం ఉంటుందని తెలిపారు. మానవాళికి మార్గ దర్శకం చేసే విజ్ఞాన గని భగవద్గీత. ఈ గీత ప్రపంచానికి లభించిన రోజును గీతా జయంతిగా వేడుకలు జరుపుకోవడం ఆనవాయితీ అన్నారు. ఈ వేడుకలను విశాఖ నగరంలో నిర్వహించడం అదృష్టంగా తెలిపారు. ఈ నిర్వాహక ఏర్పాట్ల సమావేశంలో వికాస తరంగిణి కేంద్ర కమిటీ సభ్యులు బుస్కి మాష్టారు, జీయర్ నేత్ర విద్యాలయ నిర్వాహకులు పీ ఎస్ ఎన్ రాజు, ఉత్తరాంధ్రా జిల్లాలకు చెందిన వికాస తరంగిణి శాఖల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ బియ్యంలో పురుగులు

- శంకర్‌పల్లి మండలం సంకేపల్లి గ్రామంలో ఘటన.
- తిరిగి పంపిస్తా అంటున్న డీలర్ గాలయ్య.



శంకర్‌పల్లి నవంబర్ 13 (ప్రజాక్షేత్రం):

రంగారెడ్డి జిల్లా శంకర్‌పల్లి మండలం సంకేపల్లి గ్రామంలో రేషన్ బియ్యంలో పురుగులు వచ్చాయి. ఇది గమనించిన గ్రామస్తులు ఈ బియ్యాన్ని ఎలా తినాలి అని రేషన్ బియ్యం అందించే డీలర్ గాలయ్యను ప్రశ్నించగా ఆయన బియ్యం పైనుంచి ఇలాగే వచ్చాయి అని, మును పెన్న డు ఇలా జరగలేదు అని, ఈ బియ్యాన్ని తిరిగి పంపించి వీటి స్థానంలో మంచి బియ్యన్ని ఇస్తాను అని అన్నారు. అయితే గ్రామస్తులు మాత్రం రేషన్ బియ్యం అంటేనే పేద మధ్య తరగతి తినేవి అని ప్రభుత్వం మళ్లీ ఇలాంటివి జరగకుండా చర్యలు తీసుకుని నాణ్యమైన బియ్యాన్ని అందించాలి అని అన్నారు.

## హెలీ ట్రినిటి పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలు




నందిపేట నవంబర్14(ప్రజాక్షేత్రం):

గురువారం బాలల దినోత్సవ వేడుకలు నందిపేట్ హెలీట్రినిటి పాఠశాలలో క్యారెస్పాండెంట్ ప్రేమ్ సాగర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పాఠశాలలోని చిన్నారులకు గేమ్స్, డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. విద్యార్థులు దేశభక్తి గీతాలు ఆలపించారు. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ భారత తొలి ప్రధాని జవహర్లాల్ నెహ్రూ జన్మదినం పురస్కరించుకొని ప్రతి ఏటా నవంబర్ 14న బాలల దినోత్సవం జరుపు కుంటామని గుర్తు చేశారు. అనంతరం విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పేరెంట్ కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## 71 వ అఖిల భారత సహకార వారోత్సవాలు



ఆర్మూర్ నవంబర్:14(ప్రజాక్షేత్రం):

ఆలూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం 71వ అఖిల భారత సహకార వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు తంబురి శ్రీనివాస్ పథకాన్ని ఆవిష్కరించారు. అలాగే జవహర్ లాల్ నెహ్రూ జయంతిని కూడా పురస్కరించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ సిహెచ్ రాజేశ్వర్ సొసైటీ డైరెక్టర్ బేగం ప్రమోద్ పిఓ మల్లేష్ సన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మెదక్ జిల్లాను సురక్షిత జిల్లాగా మార్చి రాము

- నేర రహిత సమాజ నిర్మాణంలో సిసి కెమెరాల పాత్ర కీలకం

మెదక్ జిల్లా నవంబర్ 14 (ప్రజాక్షేత్రం)

మెదక్ జిల్లా ఎస్పీ ఆఫీసులో ఎస్పీ మాట్లాడుతూ గ్రామాల మరియు పట్టణ ప్రజలు, ప్రజా ప్రతినిధులు ముందుకు వచ్చి తమ గ్రామాలలో విధిగా సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి సిసి కెమెరాల ప్రాధాన్యాన్ని గుర్తించాలి సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకునేందుకు దాతలు ముందుకు రావాలి ప్రతి పోలీస్ అధికారి తమ విదుల పై పూర్తి అవగాహన కలిగి ఉండాలి న్యాయ స్థానాలలో కేసులలో ఉన్న నిందితులకు తప్పకుండా శిక్షలు పడేందుకు కృషి చేయాలి, తద్వారా ప్రజలకు పోలీస్ వ్యవస్థపై మరింత నమ్మకం పెరుగుతుంది నాన్ బేయిలబుల్ వారెంట్ త్వరగా ఎగ్జిక్యూట్ చేయాలి ప్రజల సేఫ్టీ సెక్యూరిటీ చాలా ముఖ్యం,పెండింగ్ కేసులపై నెల వారి సమీక్ష సమావేశం జిల్లా ఎస్పీ.డి.ఉదయ్ కుమార్ రెడ్డి మెదక్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ.డి.ఉదయ్ కుమార్ రెడ్డి జిల్లా సిబ్బందితో నెల వారి నేర సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కేసులు పెండింగ్ లో ఉండుటకు గల ముఖ్య కారణాలను ప్రస్తుతము అట్టి కేసుల యొక్క పరిస్థితులను తెలుసుకొని చాలా కాలము నుండి పెండింగ్ లో ఉన్నటువంటి కేసులను సంబంధిత అధికారులు పూర్తి చేయాలని, పెండింగ్ ఉన్న (అండర్ ఇన్వెస్టిగేషన్) కేసులలో గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసులకు సంబంధించిన డాక్యుమెంట్స్ %ఖీూ% రిపోర్ట్స్, మెడికల్ సర్టిఫికెట్ త్వరగా తెప్పించి ప్రతి అధికారి ఛాలెంజ్ గా తీసుకొని కేసులు చేదించాలని సూచించారు. ముఖ్యంగా జిల్లాలోని అన్ని గ్రామాల మరియు పట్టణ ప్రజలు, ప్రజా ప్రతినిధులు ముందుకు వచ్చి తమ గ్రామాలలో విధిగా సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. సిసి కెమెరాల ఏర్పాటు ద్వారా నేరాలను అదుపు చేయవచ్చని, దొంగతనాలు నివారించే అవకాశం ఏర్పడుతుందని అన్నారు. ఒకవేళ దొంగతనం జరిగినా సిసి కెమెరాల ద్వారా వారిని గుర్తించి పట్టుకోవచ్చని చెప్పారు. సీసీ కెమెరాల ద్వారా ఎన్నో నేరాలు అరికట్టడం జరిగిందని అన్నారు. జిల్లాలో కమ్యూనిటీ పోలీసింగ్ నేను సైతం ద్వారా అన్ని గ్రామాలలో,పట్టణాల్లో సిసి కెమెరాల ఏర్పాటు చేసే విధంగా పోలీసు శాఖ ఆధ్వర్యంలో కృషి చేస్తున్నామని చెప్పారు. సీసీ కెమెరాల ద్వారా ప్రజలకు మరింత రక్షణ కల్పించవచ్చని, మరియు ఏ చిన్న సంఘటన జరిగినా వెంటనే తెలుసుకోవచ్చని సీసీ కెమెరాలు రాత్రింబవళ్లు 24 గంటలు ప్రజలకు రక్షణగా నిలుస్తాయని తెలిపినారు. నేరాలను అదుపు చేయడం, అసాంఘిక కార్యకలాపాలు జరిగినప్పుడు నిందితులను గుర్తించి పట్టుకోవడంలో సిసి కెమెరాలు ఎంతో ఉపయోగపడతాయని చెప్పారు. ఎన్నో దొంగతనాలు, హత్యలు, రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు సిసి కెమెరాల ఆధారంగా నిందితులను పట్టుకొని కేసులు చేధించడం జరిగిందని ఈ సందర్భంగా అన్నారు. ఒక్క సిసి కెమెరా వంద మంది పోలీసులతో సమానంగా పని చేస్తుందని అందువల్ల సిసి కెమెరాల ప్రాధాన్యాన్ని గుర్తించాలని కోరారు. అన్ని పోలీస్ స్టేషన్ ల పరిధిలోని గ్రామాల్లో ప్రదాన కూడల్లలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకునేందుకు దాతలు ముందుకు రావాలని, ప్రజా ప్రతినిధులు చొరవ తీసుకోవాలని కోరారు. అలాగే పోక్సో కేసులలో, ఎస్.సి., ఎస్.టి. కేసులల్లో పూర్తి సాక్ష్యాలతో దర్యాప్తును చేసి నేరస్తులకు శిక్షలు పడేవిధంగా చూడాలని, చట్టముపై సమాజములో అవగాహన కల్పించాలని, ప్రతి యూనిట్ అధికారులు సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుంటూ, ప్రత్యేక ప్రణాళికతో పెండింగ్ కేసులను తగ్గించాలని బ్ల్యూ కొల్ట్స్, పాట్రో మొబైల్ అనుక్షణం ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆపదలో ఉన్న వారిని ఆదుకోవటం



చాలా ముఖ్యం అని అన్నారు. రిసెప్షన్, ఎస్.హెచ్.ఒ, కమ్యూనిటి పోలిసింగ్ ఇలా పోలీసు స్టేషన్ కి సంబందించిన అన్ని విభాగాల ఫంక్షనల్ వర్టికల్స్ గురించి వారి యొక్క పనితీరు గురించి అడిగి తెలుసుకొని స్టేషన్లోని వివిధ వర్టికల్స్ లో సిబ్బంది పోటీతత్వంతో పనిచేసి మెరుగైన అభివృద్ధి సాధించాలని తెలిపారు. నేర విచారణ అధికారి కేసులలో శిక్షలు పడే విధంగా ఇన్వెస్టిగేషన్ చేయాలని, కోర్టులో ట్రయిల్ నడిచే సమయంలో పోలీస్ అధికారులు సాక్షులను మోటివేట్ చేయాలని సూచించారు. అలాగే సమన్స్, వారంట్స్ ఎగ్సిక్యూటివ్ చేయాలని, క్రైమ్ అగైనెస్ట్ ఉమెన్ కేసుల్లో త్వరగా ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయాలని పోలీస్ స్టేషన్ కి వచ్చే ప్రతి దరఖాస్తును ప్రాపర్ గా ఎంక్వైరీ చేసి, ఎంక్వైరీ రిపోర్టును ఆన్లైన్లో అప్లోడ్ చేయాలని సూచించారు. పెండింగ్ కేసులను త్వరగా పరిష్కరిస్తూ పెండింగ్ కేసుల సంఖ్య తగ్గించడానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పెండింగ్ కేసుల విషయంలో నిరంతర పర్యవేక్షణ ఉంటుందని, కొత్త కేసులతో పాటు చాలా కాలంగా పెండింగ్ కేసులను ఎప్పటికప్పుడు సమీక్షించడం ద్వారా కేసుల సంఖ్య తగ్గించే దిశగా అన్నిస్థాయిల అధికారుల పని చేయాలన్నారు. అలాగే వివిద కేసుల చెదనలో మంచి ప్రతిభ కనపరచి నెరస్థులను పట్టుకున్న సిబ్బందిని ఏ సందర్భంగా జిల్లా ఎస్.పి.డి.ఉదయ్ కుమార్ రెడ్డి ఐ.పి.ఎస్. అభినందించి రివార్డ్ లతో సత్కరించడం జరిగినది. ఇక ముందు కూడా ఇలానే పని చేసి జిల్లా కి మంచి పేరు తేవాలని అన్నారు. అధికారులు సిబ్బంది వివరాలు రామాయంపేట సిఐ. వెంకటరాజా గౌడ్ శంకరంపేట ఎస్.ఐ శ్రీ. నారాయణ తూప్రాన్ సిఐ .రంగ కృష్ణ మనోహరాబాద్ ఎస్.ఐ.సుభాష్ గౌడ్ నర్సాపూర్ సిఐ .జాన్ రెడ్డి నర్సాపూర్ ఎస్.ఐ శ్రీ.లింగం కానిస్టేబుళ్లు పి.ముకుందం, కె.శ్రీనివాస్ రాథోడ్ , పి.ప్రసాద్ గౌడ్, మనోహరాబాద్ పిఎస్ , బి.నర్సిములు, జి.రాజు, సత్యం నాయుడు తూప్రాన్ పిఎస్ , భాస్కర్ చేగుంట పి.ఎస్, ఉపేందర్, శ్రీకాంత్ , నర్సాపూర్ పిఎస్, రాజశేఖర్ శంకరంపేట పిఎస్, ప్రశాంత్ పిఎస్ వెల్దుర్తి. ఈ సమావేశంలో జిల్లా అదనపు ఎస్.పి అడ్మిన్. ఎస్. మహేందర్ , తూప్రాన్ డి.ఎస్.పి . వెంకట రెడ్డి , మెదక్ డి.ఎస్.పి .ప్రసన్న కుమార్, సైబర్ సెక్యూరిటీ డిఎస్పీ. సుభాష్ చంద్ర బోస్ , ఎస్బీ సిఐ. సందీప్ రెడ్డి, డి.సి.ఆర్.బి. సి.ఐ.మధుసూదన్ గౌడ్ , జిల్లా సి.ఐ.లు, ఎస్.ఐ లు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

6




ప్రజాక్షేత్రం

శుక్రవారం 15 నవంబర్ 2024



# రెడ్ హాట్‌లో కియారా కవ్వింపు కాక పుట్టిచేలా!


వతరం భామా మణుల్లో కియారా అద్వాణీ ఫ్యాషన్ సెన్స్ గురించి చెప్పాల్సిన పనిలేదు. ఫ్యాషన్ వరల్డ్ లో తానెంతో అడ్వాన్స్ అని ఇప్పటికే ఎన్నోసార్లు ప్రూవ్ చేసిది. ఇండస్ట్రీకొచ్చిన అనతి కాలంలో కేన్స్ వేడుకల్లో సైతం మెరిసి బ్యూటీగా రికార్డు దక్కించుకుంది. మరెన్నో అంతర్జాతీయ వేదికలపైనా కియారా మెరిసింది. నిరంతరం తనలో ఐకానిక్ గాళ్ ని హైలైట్ చేస్తుంటుంది. తాజాగా అమ్మడు మరో బ్రాండ్ లాంచ్ ఈవెంట్ లో హొయలు పోయింది. డిజైనర్ దుస్తుల్లో తళుక్కున మెరిసింది. రెండ్ కలర్ ఔట్ ఫిట్ లో చూపరులను ఆకర్షించింది. నెక్ టూ థై వరకూ ధరించిన ఔట్ ఫిట్ కియారాని మరింత అందంగా ఆవిష్కరించింది. చేతి మణికట్టు వద్ద పువ్వు డిజైన్ డ్రెస్ కి మరింత బ్యూటీని జోడించింది. డ్రెస్ మ్యాచింగ్ ఎరుపు రంగు లిప్ స్టిక్ పెదాలకు పూసింది. మ్యాకప్ తో కియారా ఫేస్ మరింత ప్రకాశవంతంగా మారింది. కాళ్లకు రెడ్ కలర్ హైహీల్స్ ధరించింది. సొగసరి అలా వాక్ చేస్తూ వివిధ భంగిమల్లో కెమారాకి ఫోజులిచ్చింది. ప్రస్తుతం ఆ ఫోటోలు నెట్టింట వైరల్‌గా మారా యి. కియారా స్టన్నింగ్ ఫోజులకు యువత ఫిదా అవుతుంది. పోస్టులతో ప్రశంసలు...ప్రపోజల్స్ గుప్పిస్తున్నారు. ఇక కియారా కెరీర్ గురించి చెప్పాల్సిన పనిలేదు. బాలీవుడ్..టాలీవుడ్‌లో దూసుకుపోతుంది. త్వరలో గేమ్ ఛేంజర్ సినిమాతో సందడి చేయనుంది. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఆ సినిమా పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో ఉంది. సంక్రాంతి కానుకగా జనవరిలో ఆ చిత్రం రిలీజ్ అవుతుంది. కియారా తొలి పాన్ ఇండియా సినిమా కావడంతో సక్సెస్ అయితే గుర్తింపు అదే స్థాయిలో దక్కుతోంది. మరోవైపు బాలీవుడ్‌లో వార్ -2లో నటిస్తోంది. ఇందులో యంగ్ టైగర్ ఎన్టీఆర్‌కి జోడీగా నటిస్తోందని సమాచారం.

# శ్రియ కూతురుకి ఏం నేర్పుతుందో చూడండి!



టాలీవుడ్‌లో రెండు దశాబ్దాల క్రితం హీరోయిన్‌గా పరిచయం అయిన ముద్దుగుమ్మ శ్రియా శరన్. తక్కువ సమయంలోనే టాలీవుడ్‌లో టాప్ స్టార్ హీరోలతో సినిమాలు చేసిన ఘనత శ్రియకి దక్కింది అనడంలో సందేహం లేదు. చిరంజీవి, బాలకృష్ణ, వెంకటేష్, నాగార్జున, మహేష్ బాబు, ప్రభాస్, పవన్, ఎన్టీఆర్ ఇలా సీనియర్ స్టార్ హీరోల నుంచి జూనియర్ స్టార్ హీరోల వరకు దాదాపు అందరు హీరోలతో సినిమాల్లో నటించడం ద్వారా అరుదైన రికార్డ్‌ను సైతం సొంతం చేసుకుంది. ఇప్పటికీ సినిమాల్లో నటిస్తున్న శ్రియ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉంటుంది అనే విషయం ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు.కరోనా సమయంలో పెళ్లి, ప్రెగ్నెన్సీ అంటూ హడావుడి చేసిన శ్రియ పాపకు జన్మనిచ్చింది. కొంతమంది స్టార్స్ వారి పిల్లలను సోషల్ మీడియాలో చూపించకుండా హైడ్ చేస్తూ ఉంటారు. కానీ శ్రియ మాత్రం మొదటి నుంచే పాపను చూపించడంతో పాటు, తన వీడియోల్లో, ఫోటో షూట్స్ లో భాగం చేస్తూ ఉంటుంది. పాపను చూపించడం ద్వారా మరింతగా ఆమె సోషల్ మీడియా పోస్ట్‌లు వైరల్ అవుతున్నాయి. తాజాగా ఒక వీడియోతో శ్రియ, ఆమె పాప వైరల్ అవుతున్నారు. సాధారణంగా పిల్లలను షాపింగ్స్ అంటూ తిప్పుతారు, కానీ శ్రియ మాత్రం వ్యవసాయ క్షేత్రంకు తీసుకు వెళ్లడం ద్వారా అందరి దృష్టిని ఆకర్షించింది. పంట నూర్పుతున్న విధానంను శ్రియ తన కూతురుకి తెలియజేస్తూ ఉంది. ఎలా పంటను నూర్పాలి అనే విషయాన్ని సైతం స్వయంగా తానే చేసి చూపిస్తూ ఉంది. శ్రియ తన కూతురు కు ఇలాంటి వాటిని గురించి చెప్పడం నిజంగా అభినందనీయం అంటూ కొందరు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. దుమ్ములోకి వెళ్తే అలర్జీ వస్తుందని, అనారోగ్యం చేస్తుందని కొందరు కనీసం బయటకు వెళ్లి ఆడుకునేందుకు పిల్లలను పంపించడం లేదు. అలాంటిది శ్రియ ఏకంగా పంట పొలాలకు తీసుకు వెళ్లి వ్యవసాయం గురించి చూపిస్తూ, ఆ పనులు ఎలా చేయాలి, ఎందుకు చేయాలి అనే విషయాలను చెప్పడం అనేది మంచి విషయంగా సోషల్ మీడియా జనాలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. శ్రియ సినిమాల విషయానికి వస్తే గతంలో మాదిరిగా వరుసగా హీరోయిన్‌గా ఆఫర్లు దక్కడం లేదు. కానీ వచ్చిన చిన్నా చితకా ఆఫర్లను సద్వినియోగం చేసుకుంటోంది. బాలీవుడ్‌లో సీనియర్ హీరోలకు జోడీగా నటించే అవకాశాలు అప్పుడప్పుడు వస్తున్న నేపథ్యంలో మరిన్ని సినిమాలను ఈమె చేసే అవకాశాలు ఉన్నాయి. తెలుగులోనూ లేడీ ఓరియంటెడ్ సినిమాలతో లేదా క్యారెక్టర్ ఆర్టిస్టుగానో సినిమాలు చేసేందుకు శ్రియా రెడీగా ఉన్నట్లుగా చెప్పుకొచ్చింది. ముందు ముందు తన సెకండ్ ఇన్నింగ్స్‌ని మొదలు పెట్టి శ్రియ మరిన్ని సినిమాలు చేస్తుందని ఆమె సన్నిహితులు చెబుతున్నారు.

# రాబిన్‌హుడ్’ టీజర్.. హై-ఫై ఇళ్లను టార్గెట్ చేసే హనీసింగ్!




యంగ్ హీరో నితిన్, డైరెక్టర్ వెంకీ కుడుముల కాంబినేషన్ లో తెరకెక్కుతున్న యూనిక్ యాక్షన్ అండ్ హీస్ట్ కామెడీ "రాబిన్‌హుడ్". 'భీష్మ' వంటి బ్లాక్‌బస్టర్ తర్వాత వీరిద్దరూ కలిసి చేస్తున్న ఈ సినిమాపై అందరిలో మంచి అంచనాలే ఉన్నాయి. ఇందులో యంగ్ బ్యూటీ శ్రీలీల హీరోయిన్ గా నటిస్తోంది. ఆల్రెడీ ఈ సినిమా నుంచి వచ్చిన క్యారెక్టర్ పోస్టర్లు, గ్లింప్స్‌కి అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. వచ్చే నెలలో ప్రేక్షకుల ముందుకు రాబోతున్న ఈ మూవీ టీజర్ ను మేకర్స్ తాజాగా విడుదల చేసారు.'ఆగని హై-ఫై ఇళ్లల్లో చోరీలు.. ఇంతమంది దాచుకున్న హనీని దోచుకుపోతున్న హనీ సింగ్ ఎవరు?" అంటూ న్యూస్ రీడర్స్ స్టైల్ చెప్పే పవర్ ఫుల్ వాయిస్ ఓవర్‌తో ఈ టీజర్ ప్రారంభమైంది. హై-ఫై ఇళ్లను టార్గెట్ గా చేసుకుని, రకరకాల వేషాలు వేసుకొని దోపిడీలు చేసే మోడరన్ రాబిన్‌హుడ్‌గా నితిన్ పరిచయం చేయబడ్డాడు. అతన్ని పట్టుకోడానికి ప్రయత్నించే పోలీస్ ఆఫీసర్ గా మలయాళ నటుడు షైన్ టామ్ చాకో కనిపించారు. "రాబిన్ హుడ్ కి పర్టిక్యులర్ జెండా అజెండాలు ఏమీ లేవు.. డబ్బు కోసం వాడు ఎవడికైనా ఎదురెళ్తాడు" అంటూ నితిన్ పాత్ర స్వభావాన్ని వెల్లడించారు. అతను ధనవంతురాలైన, పవర్ ఫుల్ ఫ్యామిలీ బ్యాగ్రౌండ్ ఉన్న శ్రీలీలను చూసి ప్రేమలో పడతాడు. అయితే శ్రీలీలను చూసి నితిన్ ఎగ్జైట్ అవుతున్నాడు కానీ, ఆమె కుటుంబంలో ప్రమాదకరమైన విలన్స్ ఉన్నట్లు తెలుస్తోంది. రాబరీలు చేసుకునే రాబిన్ హుడ్ జీవితం, ప్రేమలో పడిన తర్వాత మరింత ప్రమాదకరంగా మారినట్లు టీజర్ లో చూపించారు. నితిన్ రాబిన్‌హుడ్ పాత్రలో, విభిన్నమైన లుక్స్ లో డైనమిక్ పెర్ఫార్మెన్స్ అందించాడు. ఓవైపు దోపిడీలు చేస్తూనే, మరోవైపు "ఆల్ ఇండియన్స్ ఆర్ మై బ్రదర్స్ అండ్ సిస్టర్స్.. నా కంట్రీకి వచ్చి నా ఫ్యామిలీనే ఇబ్బంది పెడతార్రా.. యూ బ్లడీ ఫారినర్స్" అంటూ రౌడీలను చితక్కొడుతూ దేశభక్తిని చూపిస్తున్నాడు. చివర్లో అరబ్ షేక్‌గా కనిపించి ఆకట్టుకున్నాడు. అరబ్ షేక్ గెటప్ లో ఎందుకు ఉన్నావని పోలీసులు ప్రశ్నిస్తే, పంజాబీ అయితేనే పంజాబీ డ్రెస్ వేసుకోవాలా? అంటూ నితిన్ లాజిక్స్ మాట్లాడటం నవ్వు తెప్పిస్తుంది. అడ్వెంచర్, యాక్షన్, ఎంటర్టైన్మెంట్, థ్రిల్లింగ్ ఎలిమెంట్స్ కలబోసి దర్శకుడు వెంకీ కుడుముల ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నట్లు టీజర్ తోనే క్లారిటీ ఇచ్చాడు.. ప్రమోషన్ మెటీరియల్ తోనే సినిమాపై ఆసక్తిని కలిగించాడు. దీంట్లో శ్రీలీల డబ్బున్న అహంకారి మహిళ పాత్ర పోషించింది. టీజర్ లో ఎంతో అందంగా కనిపించింది. రాజేంద్రప్రసాద్, వెన్నెల కిషోర్, మైమ్ గోపీ పాత్రలను కూడా పరిచయం చేసారు. అయితే శ్రీలీల వెనకున్న ఆ విలన్ ఎవరనేది రివీల్ చెయ్యలేదు. జివి ప్రకాష్ కుమార్ బ్యాక్ గ్రౌండ్ స్కోర్, సాయి శ్రీరామ్ కెమెరా వర్క్ ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. ప్రొడక్షన్ వాల్యూస్ రిచ్ గా ఉన్నాయి. ఈ చిత్రానికి కోటి ఎడిటర్ గా, రామ్ కుమార్ ఆర్ట్ డైరెక్టర్ గా వ్యవహరిస్తున్నారు. రామ్-లక్ష్మణ్, రవివర్మ, వికారం మోర్ మాస్టర్స్ ఈ సినిమాలో యాక్షన్ కొరియోగ్రఫీ చేసారు. మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్ పై నవీన్ యెర్నేని, వై రవిశంకర్ ఈ చిత్రాన్ని భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్నారు. 'రాబిన్ హుడ్' మూవీని క్రిస్మస్ కానుకగా డిసెంబర్ 20న రిలీజ్ చెయ్యాలని భావించారు. కానీ ఇప్పుడు 'పుష్ప 2' లాంగ్ రన్ కోసం డిసెంబర్ 25న విడుదల చేయాలనే నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది.

# టాలీవుడ్ చరిత్రలోనే మాల్దీవులు స్పాట్ ఇదే తొలిసారి!

టాలీవుడ్ హీరోలు ఫ్యామిలీతో కలిసి మాల్దీవులకు వెకేషన్ కి వెళ్లడం అన్నది పెద్దగా చోటు చేసుకోదు. ఆ ప్రదేశంలో బర్త్ డే పార్టీలు లాంటివి కూడా పెద్దగా సెలబ్రేట్ చేసుకోరు. మాల్దీవులు అనేది పూర్తి బాలీవుడ్ సెలబ్రిటీల వెకేషన్ స్పాట్‌గా పేరుంది. టాలీవుడ్ హీరోలైతే అమెరికా..రష్యా, ఆస్ట్రేలియా, స్విట్జర్లాండ్, దుబాయ్ లాంటి ప్రదేశాలకు వెళ్తుంటారు. హీరోల బర్త్ డేలు అయినా..కుటుంబ సభ్యులు బర్త్ డేలు అయినా ఆయా ప్రదేశాల్లోనే సెలబ్రేట్ చేసుకుంటారు. టాలీవుడ్ నుంచి ఎక్కువగా వెకేషన్లకు వెళ్లేది సూపర్ స్టార్ మహేష్ ప్యామిలి మాత్రమే. ఈ మధ్య కాలంలో చిరంజీవి, నాగార్జున ఫ్యామిలీలు కూడా తరుచూ విదేశాలకు వెళ్లడం మొదలు పెట్టారు. వెంకటేష్ మాత్రం వేకే షన్లకు వెళ్తారు. కానీ ఆయన సోలోగా మాత్రమే వెళ్తారు. ఇలాంటి సెలబ్రిటీలు అందర్నీ ఒకే తాటిపైకి తీసుకొచ్చి మాల్దీవుల్లో దించాడు పారిశ్రామిక వేత్త, గ్రీన్ కో అధినేత అనీల్ కుమార్ చలమ శెట్టి. ఆయన 50వ జన్మదినోత్సవ వేడుకలు మాల్దీవుల్లో ఘనంగా జరిగిన సంగతి తెలిసిందే. ఇందులో టాలీవుడ్ స్టార్స్ అంతా దాదాపు పాల్గొన్నారు. చిరంజీవి, నాగార్జున, వెంకటేష్, మహేష్, రామ్ చరణ్ అంతా హాజరయ్యారు. పార్టీలో వాళ్ల కుటుంబాలు, పిల్లలు అంతా జాయిన్ అయ్యారు. ఇలా ఓ వ్యాపార వేత్త పార్టీ కోసం టాలీవుడ్ బిగ్ స్టార్స్ అంతా ఇలా కుటుంబాల తో వెళ్లడం అన్నది ఇదే తొలిసారి. అందులోనూ మాల్దీవులకు. మరి ఇలా మాల్దీవుల్లో పార్టీ ఏర్పాటు చేయడం అన్నది చలమశెట్టి ప్లానా లేక



హీరోలంతా కలిసి ఆ ప్లేస్‌ను చూజ్ చేసిన తర్వాత చలమశెట్టి ఫిక్స్ చేసాడా అన్నది మిస్టరీ. ఇప్పటికే పార్టీకి సంబంధించిన ఫోటోలు, వీడియోలు నెట్టింట వైరల్ అవుతోన్న సంగతి తెలిసిందే. సాధారణంగా ఇంత మంది టాప్ స్టార్లు హాజరైతే ఆ సెలబ్రేషన్ ని బిజినెస్ గా మార్చుకునే అవకాశం ఉంది. ఏదో ఒక ఓటీటీతో ఒప్పందం కుదుర్చుకుంటే కోట్ల రూపాయలు వస్తాయి. కానీ చలమశెట్టి మాత్రం ఆ ఛాన్స్ తీసుకోలేదు. నెటి జనుల కోసం, హీరోల అభిమానుల కోసం సోషల్ మీడియాలోకి అధికారకంగా వదిలేసారు.

# 22న 'దేవకి నందన వాసుదేవ' విడుదల

**విశాఖపట్నం, నవంబర్ 14 (ప్రజాక్షేత్రం):**

దేవకి నందన వాసుదేవ సినిమా బృందం విశాఖలో గురువారం సందడి చేసింది. శ్రీ లలితాంబిక ప్రొడక్షన్ బ్యానర్ పై సూపర్ స్టార్ మహేశ్ బాబు మేనల్లుడు లిగల్లా అశోక్ హీరోగా,మానస వారణాసి హీరోయిన్‌గా, అర్జున్ జంధ్యాల దర్శకత్వంలో సోమినేని బాలక్రిష్ణ నిర్మిస్తున్న దేవకి నందన వాసుదేవ చిత్రం ప్రమోషన్‌లో భాగంగా గురువారం హొటల్ దశపల్లలో మీడియా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా హీరో గల్లా అశోక్ మాట్లాడుతూ, మంచి కమర్షియల్ సినిమాకు వినోదం మేళవించడం జరిగింద న్నారు.ఈ సినిమాకి హనుమాన్ దర్శకుడు ప్రశాంత వర్మ కథ అందించారని తెలిపారు. మైథలాజికల్ థ్రిల్లర్ మూవీ అని పేర్కొన్నారు. ట్రైలర్, టీజర్‌లకు మంచి స్పందన వచ్చింద న్నారు. మహేష్ బాబుతో యాక్షన్ సినిమా చేయాలని వుందని చెప్పారు. ఈ సినిమాలో మ్యూజిక్ బాగా వచ్చిందని, బ్యాక్ గ్రౌండ్



స్కోర్ కూడా బాగా వచ్చిందని వెల్లడించారు. మంచి చేయాలకునే వారికి ఎప్పుడూ దేవుడు వెంటే ఉంటారని, సాయం చేసే వారే దేవుడనే కాన్సెప్ట్‌తో ఈ సినిమా చేయడం జరిగింద న్నారు. దేవ దర్శి ఇందులో విలన్ పాత్రలో బాగా చేశారని చెప్పారు. డైరెక్టర్ అర్జున్ జంధ్యాల మాట్లాడుతూ బోయ పాటి శ్రీనివాస్ వద్ద తాను దర్శక విభాగంలో పనిచేసినట్లు చెప్పారు. తెలుగు అమ్మాయిని హీరోయిన్‌గా పెట్టి ఈ సినిమా తీశామని అన్నారు. తప్ప కుండా ఈ చిత్రం అందరికి నచ్చుతుందని తెలిపారు. హీరోయిన్ మానస వారణాసి మాట్లాడుతూ మోడలింగ్ నుంచి తాను సినిమాల్లోకి వచ్చానని చెప్పారు. తనకు ఈ సినిమాలో అవకాశం ఇచ్చిన దర్శక, నిర్మాతలకు కృతజ్ఞతలు తెలిపారు.

Printed, Published and Owner by K PRAVEEN KUMAR, Printed at M R P Publications, #6-3-1880,Vanasthalipuram,Ranga Reddy(Dist),Hyderabad, Telangana 500070. Published at H.NO. 2-50, Shankar palli, Ranga Reddy, Hyderabad, Telangana 501203. Editor : K PRAVEEN KUMAR. Phone number 9177920459 , email : prajakshetram1@gmail.com , https://prajakshetram.in , RNI NO. TELTEL/12330